# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శుక్రవారం | 08 | సెప్టెంబర్ | 2023 | పేజీలు : 11






మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్ (ఫైల్)

# ఖమ్మం అభివృద్ధి ప్రధాత అజయ్

**సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు**
**అన్ని వర్గాలకూ అందుబాటులో ఉండే మహోన్నత వ్యక్తిత్వం**
**మంత్రిగా నాలుగేళ్లు పూర్తి**
**నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు**



**ఖమ్మం, సెప్టెంబర్ 7(మనం బ్యూరో) :** ఖమ్మం అభివృద్ధి ప్రధాత మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ నిలిచారు. నలువైపులా అభివృద్ధి కార్యక్రమాలు ఖమ్మం ప్రజల గుండెల్లో చిరస్థానాన్ని పదిల పరుచుకున్నారు. తద్వారా రాబోయే ఎన్నికల్లో హ్యాట్రిక్ కొట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. మంత్రిగా నాలుగేళ్లు పూర్తి చేసుకున్న మంత్రి పువ్వాడ చేసిన అభివృద్ధిపై మనం ప్రత్యేక కథనం.

ఖమ్మం నగర అభివృద్ధికి కంకణబద్ధులై మంత్రి పువ్వాడ పని చేశారు. లకారం ట్యాంక్ ఆధునీకరణ, గోళ్లపాడు చానల్ ఆధునీకరణ, ఐటి హబ్ ద్వారా ఉద్యోగాల కల్పన, కొత్త బస్టాండ్ నిర్మాణం, మున్నేరుపై చెక్ డ్యామ్ నిర్మాణం, నగరంలోని రోడ్లన్నీ విస్తరణ, సెంట్రల్ లైటింగ్ ఆధునీకరణ, ఆహ్లాదాన్ని పంచే పార్కుల ఆధునీకరణ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటి సరఫరా...ఒకటే మిటి చెప్పుకుంటూ పోతే పువ్వాడ చేసిన అభివృద్ధి పనులు చాలా ఉన్నాయి.

**వైద్య రంగంపై ప్రత్యేక దృష్టి**

జిల్లా వైద్య రంగంపై మంత్రి పువ్వాడ ప్రత్యేక దృష్టి పెట్టారు. తెలంగాణ డయాగ్నస్టిక్ నిర్మాణం ద్వారా అన్ని రకాల వైద్య పరీక్షలకు అవకాశంకల్పించారు. కరోనా సమయంలో ఆక్సిజన్ యూనిట్లు నిల్వ ఉండేలా చూసి పలు ప్రాణాలను కాపాడారు. ప్రభుత్వాసుపత్రిలో అనేక అధునాతన సౌకర్యాలు కల్పించారు. గుండె జబ్బులకు ప్రత్యేక వైద్యాన్ని అందించేందకు తీవ్ర కృషి చేసి సఫలీకృతులయ్యారు. అ ర్బన్ వైద్య కేంద్రాలను పెంచారు. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న మెడికల్ కాలేజీని జిల్లాకు మంజూరు చేయించారు. ఈ ఏడాది నుండి తరగతులు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 14న మంత్రి హరీష్‌రావు చేతుల మీదుగా మెడికల్ కాలేజీ ప్రారంభానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

**త్వరలో మున్నేరుకిరువైపులా ఆర్‌సిసి వాల్ నిర్మాణం**

మున్నేరు వరదలకు జరుగుతున్న తీవ్ర నష్టాన్ని కళ్లారా చూసిన మంత్రి అజయ్ చలిచిపోయారు. దీని నివారణకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆలోచించారు. ముఖ్యమంత్రిని ఒప్పించి 2లో..

# పార్లమెంటరీ కామర్స్ కమిటీ సభ్యులుగా ఎంపీ నామ



**ఖమ్మం, సెప్టెంబర్ 07(ఖమ్మం బ్యూరో):** వాణిజ్య శాఖకు సంబంధించిన పార్లమెంటరీ స్టాండ్ కమిటీ సభ్యులుగా బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ మేరకు రాజ్యసభ సెక్రటేరియట్ నుంచి అధికారికంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్‌ని ప్రొసీజర్ , కండక్ట్ ఆఫ్ బిజినెస్ రూల్ 269 లోని సబ్-రూల్ (1) ప్రకారం డిపార్ట్మెంట్ ఆఫ్ పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆఫ్ కామర్స్‌లో ఎంపీ నామ నాగేశ్వర రావును సభ్యునిగా నామినేట్ చేస్తున్నట్లు ఆదేశాల్లో పేర్కొన్నారు. నామ నాగేశ్వరరావును పార్లమెంటరీ కామర్స్ కమిటీ సభ్యులుగా నియమించడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. ఉమ్మడి ఖమ్మం జిల్లా కు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు నామకు అభినందన లు తెలిపారు. భవిష్యత్ లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆశీర్వదించి, ఆకాంక్షించారు.

# తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత సంతకం మువ్వా

**--అనితరుడు పుస్తక పరిచయ సభలో రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.వి.పూర్ణచంద్రరావు**

వివరాలు 2లో..



# అభివృద్ధిని సహించలేని ప్రతిపక్షాల గోబెల్స్ ప్రచారాలు

**కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**
**- 14 కోట్ల అభివృద్ధి పనులు ప్రారంభం**
**- ముచ్చటగా మూడోసారి సిఎంగా కెసిఆర్**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనం ప్రతినిధి):** అభివృద్ధిని సహించలేని ప్రతిపక్షాల గోబెల్స్ ప్రచారాలు చేస్తున్నాయని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర రావు విమర్శించారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో 19, 20, 21, 22, 32 వార్డులలో వనమా సుడిగాలి పర్యటనలు జరిపి, సుమారు 14 కోట్ల రూపాయల అభివృద్ధి పనులను ప్రారంభించారు.అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ రాష్ట్రంవచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలిచి, సిఎంగా కేసీఆర్ హాట్రిక్ సాదించడం ఖాయమనిసిఎం కెసిఆర్ కారణ జన్ముడని, పోడు పట్టాలను పంపినీచేసి సిఎం కెసిఆర్ గిరిజనుల ఆరాధ్యదైవమయ్యారని కొనియాడారు.కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ వీధిలో చూసినా వనమా శిలాఫలకాలే ఉన్నాయని, అభివృద్దిలో తనకు ఎవరూ సాటిరారని, అంచెలంచెలుగా రాజకీయాలలో ఎదిగిన వాడినని, ఎవరికీ ఏం కావాలో తనకు తెలుసని ఎంఎల్ఏ వనమా వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో, అధికారం వున్నా లేకునా ప్రజల మధ్యనే వున్నానని, వారి సాదకబాదకాలలో పాలుపంచుకున్నానని, తుది శ్వాస వరకు ప్రజా సేవలో ఉంటానని, కొత్తగూడెం నియోజకవర్గం తన జన్మ భూమి, పుణ్య భూమి, కర్మ భూమి అని వనమా తెలిపారు.పల్లె ప్రగతి - పట్టణ ప్రగతిలో పట్టణాలను, పల్లెలను తీర్చి దిద్దుతున్నామని, ప్రజలే నా దేవుళ్ళు - నేను పూజారిని మాత్రమేనని, దేశానికే ఆదర్శంగా సిఎం కెసిఆర్ పథకాలు అమలు చేస్తున్నారని, అన్ని వర్గాల కోసం శాయశక్తులా కృషి చేసేది ఒక్క బిఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు.ఎవరెన్ని కుట్రలు చేసినా విజయం తనదే....ఎవఎవరెన్ని కుట్రలు చేసినారెన్ని కుట్రలు చేసినా, ఎన్ని డబ్బులు ఖర్చు చేసినా విజయం తనదేనని, వచ్చే ఎన్నికల్లో అభివృద్ధికి - అభివృద్ధి నిరోధకుల మధ్యన పోటీ ఉండబోతోందని , కొత్తగూడెంకు ఏం చేసారని ప్రజలు ప్రశ్నించే టైము వస్తుందని వనమా తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలు ఎంతో చైతన్యవంతులని, తన రాజకీయ జీవితంలో ఎన్నో ఆటుపోటులను ఎదుర్కొన్నానని, ప్రజల గుండెల్లో వనమా చెరగని ముద్రగా ఉంటాడనే విషయం మరవరాదని, సూర్యచంద్రులున్నంత వరకు అక్కడ కెసిఆర్, ఇక్కడ వనమా ముద్ర ఉంటుందని, 3 వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి దూసుకుపోతుందని, 2లో..



# రాహుల్ గాంధీ జోడో యాత్ర కు ప్రజల నుండి మంచి స్పందన

## భారత్ జోడో యాత్ర చారిత్రాత్మకమైనది నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్





**ఖమ్మం, సెప్టెంబర్ 7(మనం బ్యూరో) :** ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతంగా జరిగి మొదటి వార్షికోత్సవం అవుతున్న సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక మయూరి సెంటర్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్, నగర అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ గత సంవత్సరం సెప్టెంబర్ 7, 2022 న, మన ప్రియతమ నాయకుడు శ్రీ రాహుల్ గాంధీ గారు చారిత్రాత్మకమైన భారత్ జోడో యాత్రను ప్రారంభించారు- ఇది మన దేశంలోని ఏ రాజకీయ నాయకులు చేయని సుదీర్ఘమైన పాదయాత్ర. 4,081 కిలోమీటర్లు, 12 రాష్ట్రాలు 2 కేంద్రపాలిత ప్రాంతాలు, 75 జిల్లాలు మరియు 76 లోక్సభ నియోజకవర్గాలను కలుపుతూ 136 రోజుల యాత్ర ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసింది. లక్షలాది మంది రాహుల్ గారి ప్రేమ, ఐక్యత మరియు మతం, సంఘం, జాతి మొదలైన వాటికి అతీతంగా ప్రతి భారతీయుడిని ఏకం చేయాలన్న అచంచలమైన స్ఫూర్తితో ఆకర్షితులయ్యారు. ఆయన చేసిన ఈ ఆలోచనాత్మక చొరవ, మన దేశ రాజకీయాల గమనాన్ని మార్చివేసింది. ముఖ్యంగా, కర్ణాటక ఎన్నికల ఫలితాలు, యాత్ర తర్వాత, కాంగ్రెస్ పార్టీని తిరిగి అధికారంలోకి తీసుకురావాలనే ప్రజల సమిష్టి కోరిక బలంగా పెరిగింది భారత్ జోడో యాత్రలో, రాహుల్ గారు 100 కంటే ఎక్కువ గ్రూప్ లతో ఇంటరాక్షన్లు, 275 ప్రణాళికాబద్ధమైన వాకింగ్ ఇంటరాక్షన్లు, 100 కార్నర్ మీటింగ్లు, 13 భారీ బహిరంగ సభలు, 12 ప్రెస్ కాన్ఫరెన్సు మరియు అనేక ఆకస్మిక సమావేశాల ద్వారా కోట్లాది మంది మన తోటి ప్రజలతో తన అభిప్రాయాలను పంచుకున్నారు. దేశం అంతటా. ఈ యాత్ర దేశంలోని ప్రధాన సమస్యలను, ధరల పెరుగుదల, నిరుద్యోగం, కుటిల వాదం, విభజన రాజకీయాలు, చైనా దురాక్రమణతో జాతీయ భద్రతకు భయంకరమైన ముప్పు వంటి వాటిని ప్రస్తావించింది. భారతదేశం యొక్క ఆలోచనను కాపాడటానికి రాహుల్ గారి యొక్క పట్టుదల మరియు సంకల్పం బిజెపిని కలవరపెడుతోంది మరియు ప్రజాస్వామ్య భావాన్ని పునరుద్ధరిస్తోంది. యాత్ర యొక్క ఈ ప్రభావం రాబోయే అన్ని రాష్ట్ర స్థాయి మరియు జాతీయ ఎన్నికలపై తన ప్రభావాన్ని చూపుతుందని మరియు పార్టీ కీర్తిని, పూర్వ వైభవాన్ని తీసుకువస్తుందని గట్టిగా నమ్ముతున్నాము అన్నారు రాబోయే రోజుల్లో కార్యకర్తలు అందరూ కష్టపడి కేంద్రము మరియు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశలో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం,జిల్లా ఐఎన్టియుసి అధ్యక్షులు కొత్తా సీతారాములు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు యడ్లపల్లి సంతోష్, ముప్వా విజయ్ బాబు డీసీసీబీ మాజీ అధ్యక్షుడు, బేబీ స్వర్ణ కుమారి, రామిరెడ్డి చరణ్ రెడ్డి,జిల్లా మహిళా కాంగ్రెస్ ఇంచార్జ్ అమర్జహాన్ బేగం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,జిల్లా మైనారిటి అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు చోటా బాబా,జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్,జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, పొంగులేటి ప్రసాదరెడ్డి, జిల్లా సోషల్ మీడియా కో కో ఆర్డినేటర్ బండి మాధవరావు, వైరా ఎల్డిఎం ఇంచార్జ మద్దినేని రమేష్, కార్పొరేటర్లు మలీదు వెంకరేశ్వర్లు,లకావత్ సైదులు నాయక్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు,కొప్పెర సరితాఉపేందర్, తోటకూర రవి శంకర్, మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరావు,భోజడ్ల సత్యనారాయణ, గజ్జెల్లి వెంకన్న, జ్యోతిర్మయి, భవాని, పద్మ,పుష్పలత,దివ్య,నగర మైనారిటి,ఓబీసీ, ఎస్టి, సేవాదళ్, ఐఎన్టియుసి అధ్యక్షులు అబ్బాస్, బాణాల లక్ష్మణ్,శంకర్ నాయక్,గౌస్, నరాల నరేష్ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రవికుమార్,నాయకులు,బోడా శ్రావణ్, ముజాహిద్దీన్,నగేష్,కందుకూరి వెంకట నారాయణ, బోడా వెంకన్న,పర్వత శ్రీనివాస్ ,సురేష్, కొంటెముక్కల నాగేశ్వరావు,దాసరి వెంకన్న,గుడిపల్లి గోపి, యస్వంత్,వాసిమ్,విప్లవ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్య చరిత్రలో శాశ్వత సంతకం ముప్వా...

### -- అనితరుడు పుస్తక పరిచయ సభలో రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.వి.పూర్ణచంద్రరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 7(మనం న్యూస్) :** శిష్యునిగా శ్రీనివాసరావు తనకు ఆత్మీయంగా మెలిగాడని తాను ప్రారంభించిన 'దీపిక' పాఠశాల పత్రికలో మొదటి కవిత రాశాడని నేడు ఈ స్థాయి కవిగా ఎదగటంతో గురువుగా తానెంతో పొంగిపోతున్నానని రిటైర్డ్ ఉపాధ్యాయులు టి.వి పూర్ణచంద్రరావు అన్నారు..శ్రీశ్రీ,తిలక్,జాషువా వంటి కవుల కవితా ఛాయలు శ్రీనివాసరావు కవిత్వంలో గోచరిస్తాయని శ్రీనివాస రావు నుండి మరింత సాహిత్య సృష్టి జరగాల్సిన అవసరం ఉందని ఆయన ఆకాంక్షించారుప్రముఖ కవి ముప్వా శ్రీనివాసరావు సాహిత్యంపై వెలువడిన 'అనితరుడు' వ్యాససంకలన పుస్తక పరిచయ సభ గురువారం ఖమ్మం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో వివిధ సాహిత్య సంఘాల ఆధ్వర్యంలో జరిగింది..ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూఇంతవరకు ఏ సాహిత్యంలోనూ ఒక కవి రచనలపై ఇంతటి సంకలనం రాలేదనటంలో ఎలాంటి సందేహం లేదని ముక్త కంఠంతో శ్లాఘించారు.. అనితరుడు..366 మంది చేయి తిరిగిన సాహిత్య కారుల మేథస్సు నుండి జనించిన 1300 పేజీల వ్యాస సంకలన ఉద్గ్రంథం అని పేర్కొన్నారు. ముప్వా శ్రీనివాసరావు సమాంతరఛాయలు, సిక్స్త్ఎలిమెంట్, వాక్యాంతం,వైరాయణం పుస్తకాలపై వివిధ రంగాల మేధావులు రాసిన వ్యాసాల సమాహారమే 'అనితరుడ'ని సభాధ్యక్షులు ప్రముఖ విద్యావేత్త రవి మారుత్ పేర్కొన్నారు..పల్లె జీవనం,మానవ జీవన వైచిత్రి,వాక్యానికి అంతం లేదనటం,ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా జన్మను మారణ,దారుణ జన్మమంటూనే నిందా స్తుతి చేయటం వస్తువులుగా కవి వెలువరించిన నాలుగు కావ్య సంపుటులపై విశ్లేషణ,సమీక్ష,చర్చ చేయబడిన వ్యాస సంపుటి 'అనితరుడు' అని విశ్వవిద్యాలయాలు కవి రచనలపై విరివిగా పరిశోధనలు చేయాల్సిన అవసరం ఉందని ప్రముఖ విద్యావేత్త ఐ.వి.రమణారావు స్పష్టం చేశారు.. అనంతరం ముఖ్య అతిథి మరియు అతిథులను ఘనంగా సన్మానించారు..అనంతరం కీర్తి పురస్కార గ్రహీత కథకుడు రాచమళ్ళ ఉపేంద్ర ను ప్రత్యేకంగా సత్కరించారు..ఈ కార్యక్రమంలో సమన్వయకర్త అట్లూరి. వెంకటరమణ,కన్నెగంటి.వెంకటయ్య, పొత్తూరి.సీతారామారావు, వివిధ సంఘాల బాధ్యులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు,ఉరిమళ్ళ సునంద,నామా పురుషోత్తం,కటకోర్ఘ్వుల రమేష్,బుక్కా సత్యనారాయణ, తోట సుభాషిణి,పాలపర్తి హవీలా, అయితగాని. జనార్దన్ ,కోంద్రు.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు..

# అభివృద్ధి ప్రధాత అజయ్

(మొదటి పేజీ తరువాయి)

మున్నేరుకిరువైపులా 8 కిలోమీటర్ల మేర ఆర్సిసి వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారు. దీంతో పాటు మున్నేరుపై తీగల వంతెన నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చారు. మున్నేరు వరద వృధాగా పోకుండా అడ్డు కట్ట వేసేందుకు, భూ గర్భ జలాలు పెంచేందుకు మున్నేరుపై మరో మూడు చోట్ల చెక్డ్యామ్ల నిర్మాణానికి అనుమతులు తీసుకొచ్చారు. త్వరలోనే వీటి పనులు ప్రారంభం కానున్నాయి.

**నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో సంబరాలు**

మంత్రిగా పువ్వాడ అజయ్కుమార్ నాలుగేళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా బిఆర్ ఎస్ నగర కమిటీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపనున్నారు. మధ్యాహ్నం హైదరాబాద్ నుండి ఖమ్మానికి మంత్రి పువ్వాడ రానున్నారు. ఈ సందర్భంగా స్వాగత ఏర్పాట్లు, సంబరాలు జరిపించేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేశారు.

# అభివృద్ధిని సహించలేని ప్రతిపక్షాల గోబెల్స్ ప్రచారాలు

(మొదటి పేజీ తరువాయి)

కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని కోట్లు అయినా సిఎం కెసిఆర్ ఇస్తానన్నారని వనమా తెలిపారు.ఈ యొక్క కార్యక్రమంలో వనమా రాఘవేందర్ , మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, నాయకులు కాసుల వెంకట్, ఎంఎ రజాక్, మున్సిపల్ కమిషనర్ రఘు, మున్సిపల్ డిఈ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్య రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, కౌన్సిలర్లు కంభంపాటి దుర్గాప్రసాద్, సుజాత, బండి నరసింహ, మాదా సత్యవతి, జయంతి మసూద్, కోలాపూరి ధర్మరాజు, వేముల ప్రసాద్, అంబుల వేణు, పల్లపు లక్ష్మణ్, కో ఆప్షన్ సభ్యులు దూడల బుచ్చయ్య, బిఆర్ఎస్ నాయకులు యూసుఫ్, మాదా శ్రీరాములు, సుందర్ రాజ్, పూర్ణ, దూడల కిరణ్, 22వ వార్డు యాకూబ్, నాగేందర్, బొంకూరు పరమేష్, బీ శ్రీను, హైమద్ మరియు స్థానిక బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# జిగేల్ అనిపించేదంతా అభివృద్ధి కాదు..!

- తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ చేసింది శూన్యం
- జిల్లా కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయబాబు
- మూడవ డివిజన్ లో కొనసాగిన గడప గడపకు కాంగ్రెస్



**ఖమ్మం, సెప్టెంబర్ 7(మనం న్యూస్) :** జిగేల్ అనిపించేలా నాలుగు వీధిలైట్లు ఏర్పాటు చేయడం.... మూడు రోడ్లు వేయడం.... ఒకటి రెండు కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వడం అభివృద్ధి కాదని జిల్లా కాంగ్రెస్ నాయకులు డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు పేర్కొన్నారు. మూడవ డివిజన్ లో బుధవారం ప్రారంభమైన గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం గురువారం కూడా కొనసాగింది. డివిజన్ లోని ప్రతి గడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వా మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నరేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఖమ్మం నియోజకవర్గానికి చేసింది శూన్యమని విమర్శించారు. ఎంతోమంది అర్హులున్నా వారికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వలేదని మండిపడ్డారు. వృద్ధాప్య, వితంతు పెన్షన్లు ఇవ్వడంలోనూ కేసీఆర్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఇళ్లు లేని నిరుపేదలందరికీ రూ. ఐదు లక్షలతో ఇందిరమ్మ ఇళ్లు, అర్హులైన వారందికీ రూ.4వేల పెన్షన్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఆశీర్వాదించాలని స్థానిక ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్, నాయకులు మందడపు తిరుమలరావు, బోడా శ్రావణ్ కుమార్, చంద్రం, కాంపాటి వెంకన్న, నరాల నరేష్, మాలోత్ రాము తదితరులు ఉన్నారు.

# హకీంపేట క్రీడా పాఠశాలకు కల్లూరు విద్యార్థులు ఎంపిక



**కల్లూరు, సెప్టెంబర్ 07( మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలోనే అత్యంత క్రీడా ప్రమాణాలు కలిగినటువంటి హకింపేట క్రీడా పాఠశాలకు కల్లూరు విద్యార్థు లు ఎంపిక కావడం జరిగింది. హైదరాబాద్ లో ఉన్న క్రీడ పాఠశాలలో నాలుగవ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య ,వసతి, క్రీడలలో నాణ్యమైన శిక్షణ. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఈ పాఠశాలను ఎంపిక చేయటం జరిగింది. ఇటువంటి పాఠశాలకు కల్లూరు నుండి ఐదుగురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగింది. నాలుగో తరగతి లో ప్రవేశానికి కె పృధ్విని,జి కుశాల్ ఐదవ తరగతి కి బి షైన్ ,ఎం ఉమామహేశ్వరి ,మోక్షిత్ వీర్ అర్హత సాధించారు. ఖమ్మం జిల్లా నుండి 32 మంది విద్యార్థులు క్రీడా పాఠశాల ఎంపికల్లో పాల్గొనగా అందులో 14 మంది విద్యార్థులు ఖమ్మం జిల్లా నుండి ఎంపిక కాగా, ఐదుగురు కల్లూరు నుంచి ఎంపిక కావటం విశేషం. ఖమ్మం జిల్లా యువజన , క్రీడల అభివృద్ధి అధికారి టి సునీల్ రెడ్డి సీనియర్ అథ్లెటిక్స్ శిక్షకులు గౌస్, వాలీబాల్ కోచ్ అక్బర్ అలీ, కల్లూరు మండల వ్యాయామ విద్యా విభాగం, వ్యాయామ ఉపాధ్యాయులందరు విద్యార్థిని, విద్యార్థులను ఆశీర్వదించి అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ వ్యాయామ విద్యా శిక్షకులు పసుపులేటి వీర రాఘవయ్య,సీనియర్ వ్యాయామ దర్శకులు తప్పేట లక్ష్మీనరసయ్య, పీవీ సత్యనారాయణ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు వై రజిత ,సిహెచ్ త్రివేణి, కే రాధాకృష్ణ, విజయ కుమారి లు అభినందించారు. వీరికి ప్రత్యేక తోడ్పాటు అందించినటువంటి మండల విద్యాశాఖ అధికారి ఎం దామోదర ప్రసాద్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలత, తోపుడు బండి ఫౌండేషన్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సాదిక్ అలీ వారికి తోడ్పాటు అందించి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనటానికి సహాయ సహకారాలు అందించడం జరిగింది.మేజర్ గ్రామ పంచాయతీ నాయకులు, ప్రముఖులు అభినందించడం జరిగింది.

# మంత్రిపై అసత్య ప్రచారాలు చేస్తే సహించబోం

...ప్రజలకు కాంగ్రెస్ ఏం చేసిందో చెప్పుకోవాలి

..సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు

**ఖమ్మం, సెప్టెంబర్ 7(మనం న్యూస్) :** గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, మంత్రి పువ్వాడపై విమర్శలు చేస్తే సహించబోమని సుడా ఛైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బిఆర్ఎస్ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు పేర్కొన్నారు. ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో గురువారం జరిగిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి కీ కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందో ప్రజలకు చెప్పుకోండి. మంత్రి అజయ్ కుమార్ పై అబద్ధాలు, అసత్యాలు ప్రచారం చేస్తే సహిచబోమన్నారు. మీరు ఏమి చేస్తారో చెప్పుకోండి, మా పార్టీ పై ఆరోపణలు చేయడం ఎందుకు. జిల్లాలో 10కీ 10ఎమ్మెల్యే సీట్లు గెలుస్తాం అని చెప్పటడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెస్తాము అంటున్నారు.. మీ హయంలో ఇందిరమ్మ ఇళ్లలో జరిగిన అక్రమాలకు ఏమి సమాధానం చెబుతారని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం భావితరాలకు మేలు జరిగే విధంగా అభివృద్ధి కార్యక్రమలు చేపడుతుందన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు మున్నేరు, గోళ్ళపాడు చానల్ సమస్య ను ఎందుకు పరిష్కరించలేకపోయారని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ చొరవతో, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కృషితో 9ఏళ్లలో అభివృద్ధి చేసుకున్నామన్నారు. జిల్లా అభివృద్ధి కి మంత్రి పువ్వాడ నాయకత్వం కావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. అసత్య ఆరోపణలు, అబద్ధాలు ప్రచారం చేస్తే రానున్న రోజుల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని అన్నారు. ఆకుల మూర్తి మాట్లాడుతూ పొంగులేటి శ్రీనివాసరెడ్డిది వ్యాపార ధోరణి అని, ఆయనను పార్టీ ఎందుకు దూరంగా పెట్టిందో అందరికీ తెలుసునని అన్నారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎక్కడ నుండి పోటీ చేస్తాడో తెలుసా. ఇప్పటికీ ఆయనకే స్పష్టత లేదు. ఖమ్మంలో పోటీ చేస్తే డిపాజిట్లు కూడా రాదు. మీ వ్యాపార కోసం జిల్లాలో ఆత్మీయ సమ్మేళనాలు పెట్టారు. ఆ సమ్మేళనాలలో ప్రకటించిన అభ్యర్థుల పరిస్థితి ఏమిటో పొంగులేటి సమాధానం చెప్పాలన్నారు. పొంగులేటి ఎక్కడ పోటీ చేసినా ఓడించడానికి బీఆర్ఎస్ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారన్నారు. విలేకర్ల సమావేశంలో మైనార్టీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ , మాజీ డిప్యూటీ మేయర్ బత్తుల మురళి, షేక్ షకీన, తోగరు భాస్కర్, ఉపేందర్ పాల్గొన్నారు.




పొంగులేటి

## 11 నుంచి అంగన్వాడీల సమ్మె కు సిద్ధం కావాలి

**-జిల్లాలో మూత పడనున్న అంగన్వాడీ కేంద్రాలు**

**-సమ్మెలోకి 3065 అంగన్వాడీలు**

**- ప్రభుత్వం చర్చలకు ఆహ్వానించాలి**

**-అంగన్వాడీ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్**



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనంప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ ల సర్వీస్ క్రమబద్ధీకరించాలని కనీస వేతనం ఉపాధ్యాయులకు ఇస్తున్న దానికి సమానంగా ఇవ్వాలని ప్రధాన డిమాండ్లతో పాటు 19 రకాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్టం లో ఏఐటీయూసీ – సీఐటీయూ జెఏసిగా ఏర్పడి ప్రభుత్వానికి ఈ నెల సమ్మె నోటిస్ ఇచ్చినా ప్రభుత్వం నుంచి స్పందన రాలేదని, ఈ నేపథ్యంలో ఈ నెల 11 నుంచి అంగన్వాడీలు సమ్మె బాట పట్టనున్నారని అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ కొత్తగూడెం కలెక్టరేట్ వద్ద జరిగిన సమావేశంలో తెలియచేసారు .రాష్టంలో సుమారు 60 వేల మంది అంగన్వాడీ లు ఉండగా భద్రాద్రి జిల్లా లో 3065 మంది టీచర్లు ఆయాలు పనిచెస్తున్నారు టీచర్లు 1,339,మినీ టీచర్లు 519, ఆయాలు 1,207 ఉన్నారని వీరంతా 11 నుంచి సమ్మెబాట పడుతున్న నేపథ్యంలో, ఐసిడిఎస్ కమిషనర్ భారతి హోలీకేరి సమ్మెలోకి వెళ్లకుండా అంగన్వాడీలపై వత్తిడి తెస్తూ జిల్లాలో పిడిను సీడీపీఓల నుంచి వత్తిడి తెస్తున్నారని ఆరోపించారు . ప్రభుత్వం సమస్యలు పరిస్కారం చూపకుండా సమ్మె విచ్చిన్నం చెయ్యాలను కోవటం తగదు అని అన్నారు. గత 48 ఏళ్లుగా ఐసిడిఎస్ లో గౌరవ వేతనం పేరుతో వెట్టి చాకిరి చేపిస్తూ మహిళల శ్రమ దోపిడీ పాలకులు చేస్తున్నారని విమర్శించారు.భద్రతలేని బ్రతుకులు చాలి చాలని వేతనంతో ఇంకా ఎన్నేళ్ళు పనిచేయాలని ఆవేదన చెందుతున్నారని, తక్షణం ప్రభుత్వం చర్చలు జరిపి హామీలు అమలు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గొనె మణి , ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ , రాష్ట్ర కమిటీ సభ్యులు పాయం శ్రీ లత , రూప , సరోజినీ , తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అల్లిక వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు

## ప్రభుత్వాసుపత్రిలో పేదలకు పండ్లు, రొట్టెలు పంపిణీ



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** బీఎస్పీ పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ అల్లిక వెంకటేశ్వర్లు పుట్టినరోజు వేడుకలను గురువారం తిరుమలాయపాలెంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎన్నబోయిన రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా నిర్వహించారు. నిరంతరం పేద ప్రజల కోసం పోరాడుతున్న పేదల పెన్నిధి, అణగారి వర్గాల ఆశాజ్యోతి, పెత్తందారుల పాలిట సింహస్వప్నం,అల్లిక వెంకటేశ్వరరావు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ పార్టీ కార్యకర్తలు నాయకులు దేవున్ని కోరుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి, పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. తిరుమలాయపాలెం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, పాలు రొట్టెలను నాయకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు హాలవత్ బిక్కు నాయక్, కొలిచలం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జక్కుల యాకయ్య, యాదవ్ నియోజకవర్గం ఉపాధ్యక్షులు, నల్లగట్టు శంకర్, నల్లగట్టు నాగేష్,సురేష్,సావిడి శ్రీను,ఉపేందర్, మధు,తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కష్టార్జితాన్ని ప్రభుత్వానికి దోచిపెట్టేందుకే ఎరియర్స్ జాప్యం

- కార్మికుల సంక్షేమాన్ని ప్రభుత్వానికి తాకట్టుపెడుతున్న సింగరేణి యాజమాన్యం
- 23నెలల 11వ వేజ్ బోర్డు బకాయి వేతనాలు ఒకే దఫా చెల్లించాలి
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా
- ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి హెక్టాఫీస్ ఎదుట దీక్ష చేపట్టిన కార్మికులు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనంప్రతినిధి):** రాష్ట్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తున్న సింగరేణి యాజమాన్యం కార్మికుల కష్టార్జితాన్ని దోచిపెట్టి మెప్పు పొందేందుకే కార్మికులకు రావాల్సిన వేజ్ బోర్డు ఏరియర్స్ చెల్లింపులో జాప్యం చేస్తోందని సిపిఐ భద్రాది జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా ఆరోపించారు. 23 నెలలకు సంబందించి 11వ వేజ్ బోర్డులు పెరిగిన వేతనాలు ఒకే దఫా చెల్లించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఆధ్వర్యంలో గురువారం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు. దీక్షలను ప్రారంభించిన అనంతరం సాబీర్ పాషా మాట్లాడుతూ సిఎస్ఆర్, డిఫిర్ ట్యాక్సు, ఎమ్మెల్యేలకు ప్రత్యే నిధుల రూపంలో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఖజానాకు గండి కోడుతోందని, దీనికి సింగరేణి యాజమాన్యం, సర్కారు సంఘం టిబిజికెఎస్ సహకరిస్తూ సంస్థను దివాలా తీయిస్తున్నారని అన్నారు. విద్యుత్ సంస్థలకు సంబందించి సింగరేణి సంస్థకు ప్రభుత్వం చెల్లించాల్సిన కోట్లాది రూపాయల బకాయిలు చెల్లింపులో మీనమేశాలు లెక్కిస్తోందని విమర్శించారు. మితిమీరిన రాజకీయ జోక్యంతో, కర్రపెత్తనంతో రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను దోచుకుంటోందని విమర్శించారు. కార్మికులకు స్వంతిటి పథకం, కారుణ్య నియామకాలు, నూతన భూగర్భగనులు, అలియాస్ పేర్ల మార్పు వంటి అనేక హామీలు విస్మరించి, కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోని కేసీఆర్కు సంస్థపై పెత్తనం చెలాయంచే హక్కు ఎక్కడిదని ప్రశ్నించారు. పైరవీలకే పరిమితమైన టిబిజికెఎస్ కార్మికుల్లో విశ్వాసాన్ని కోల్పోయిందని, అందుకే గుర్తింపు సంఘం ఎన్నికలంటే కేసీఆర్కు బయం పట్టుకుందని, సర్కారు సంఘం కాలపరిమితి తీరిపోయినప్పటికి ఓటమి భయంతోనే ఎన్నికలు నిర్వహించేందుకు మోకాలడ్డుతున్నారని విమర్శించారు. కోల్ ఇండియాలో 11వ వేజ్ బోర్డుకు సంబందించి 23 నెలల బకాయిలు చెల్లిస్తుంటే సింగరేణి యాజమాన్యం కార్మికులకు చెల్లించకుండా, వాయిదాల పద్ధతిలో చెల్లించేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటన్నారు. ఎయిర్స్ డబ్బులు కార్మికుల కష్టార్జితమని ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యం చెల్లించేవి కాదని గుర్తించాలన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలో సంస్థ ఆర్జించిన లాభాల్లో కార్మికులకు 35శాతం వాటా చెల్లించాలని, గుర్తింపు సంఘం ఎన్నికలు సత్వరమే నిర్వహించాలని, ముఖ్యమంత్రి హామీలు అమలు చేయాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, గనిగళ్ళ వీరస్వామి మాట్లాడారు. కొత్తగూడెం, కార్పోరేట్ బ్రాంచి కార్యదర్శులు వి.మల్లికార్జున్రావు, ఎస్. రమణమూర్తి, జె. గట్టయ్య, ఉమాయున్, సందేబోయిన శ్రీనివాస్, గుమ్మడి వీరయ్య, తిరుపతి, ఏసుపాదం, అనంతలక్ష్మి, కిష్టాఫర్, రాము, నాగయ్య, సుబ్బారావు, కొవ్వూరి రాజేశ్వర్రావు, జడల ప్రకాష్ తదితరులు దీక్షలో పాల్గొనగా, సిపిఐ నాయకులు వై శ్రీనివాస రెడ్డి, వాసిరెడ్డి మురళి, మాచర్ల శ్రీనివాస్, నూనావత్ గోవిందు తదితరులు శిభిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు.

# బీజేపీ జిల్లా అధ్యక్ష భాద్యత బీసీ లకే కేటాయించాలి



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిజెపి అధ్యక్ష పదవి ఈసారి బీసీలకే అప్పగించాలని బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కేసాగాని శ్రీనివాస్ గౌడ్ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జీ కిషన్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామ పంచాయతీ లో గల బిజెపి కార్యాలయంలో జరిగిన ఓబీసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వరకు బిజెపి అధ్యక్ష పదవి అగ్రవర్ణాల వారికి కేటాయించారని, నేడు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న పరిస్థితి దృష్ట్యా పెద్ద సంఖ్యలో బిసిలు బీజేపీ కి అండగా ఉన్న నేపథ్యంలో ఈ పదవిని వారికే కేటాయించాలని కోరారు. నరేంద్ర మోడీ సారధ్యంలో 27 మంది బీసీలకు కేంద్ర మంత్రులుగా అవకాశం ఇవ్వడం, తెలంగాణ రాష్ట్రానికి చెందిన డాక్టర్ కె లక్ష్మణ్ ను జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడిగా, రాజ్యసభ సభ్యులుగా, పార్లమెంట్ బోర్డు సభ్యులు గా నియమించడం, మాజీ తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ను జాతీయ ప్రధాన కా ర్య ద ర్శి గా నియమించడం వంటి అంశాలు బీసీ ల పట్ల బీజేపీ కి వున్న చిత్తశుద్ధి ని తెలియజేస్తుందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో గెలుపు ఓటములను శాసించే స్థాయిలో బీసీ ఓటర్లు ఉన్నందున వారికి అధిక ప్రాధాన్యతనిస్తూ జిల్లా అధ్యక్ష పదవి కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల అధ్యక్షులు వేలిశెట్టి రామారావు, ప్రధాన కార్యదర్శి బుర్రా శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మధిర కాంగ్రెస్ ఆధ్వర్యంలో పాదయాత్ర



**మధిర , సెప్టెంబర్7( మనం న్యూస్):**‘ ద్వేషం కాదు కావాల్సిందిప్రేమ ‘ అంటూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు కాంగ్రెస్ అధినేత, ఎంపీ రాహుల్ గాంధీ జోడో పాదయాత్ర చేపట్టి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా మధిర, మండల పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పట్టణంలో పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయం వద్ద నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర సాగింది. ఈ సందర్భంగా మధిర పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మిరియాల వెంకటరమణ గుప్తా మాట్లాడుతూ రాహుల్ గాంధీ సరిగ్గా ఇదే రోజు గత ఏడాది 2022 సెప్టెంబర్ 7న తమిళనాడు నుంచి భారత్ జోడో యాత్రకు శ్రీకారం చుట్టారు. ఆయన చేపట్టిన పాదయాత్ర 145 రోజుల పాటు సాగింది. ఈ సందర్భంగా పలు రాష్ట్రాలలో ప్రజలను స్వయంగా కలుసుకున్నారు. వివిధ రంగాలకు చెందిన వారు రాహుల్ గాంధీతో చేతులు కలిపారు. దేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం, విభజన రాజకీయాలు, ప్రజాస్వామ్య పరిరక్షణ, చైనా దురాక్రమణలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారు. ఈ యాత్ర తెలుగు రాష్ట్రాలైన ఏపీ, తెలంగాణలోనూ సాగింది. రెండు రాష్ట్రాల్లో ప్రజలు, కాంగ్రెస్ శ్రేణులు రాహుల్ భారత్ జోడో యాత్రకు బ్రహ్మరథం పట్టారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు, మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దారా బాలరాజు ,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మధిర పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అద్దంకి రవికుమార్ ,మండల బీసీల అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య, మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావత్ వెంకటరమణ నాయక్, మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శ్రీనివాస్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జహంగీర్,సర్పంచ్ మదార్ సాహెబ్, కాంగ్రెస్ నాయకులు పారుపల్లి విజయకుమార్, టీవీ రెడ్డి, కోట వెంకటకృష్ణ, కరివేద రాంబాబు, సంపసాల రామకృష్ణ, మాగం ప్రసాద్, మోదుగు బాబు, కోట నాగరాజు, నూర్ మొహమ్మద్, ఎండి రహీం, పగిడిపల్లి డేవిడ్, కోటా డేవిడ్, బండారు నరసింహారావు, షన్ను, నాగబోయిన రామారావు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, పుట్ట పుల్లారావు, జాకీర్ హుస్సేన్, మోచర్ల సురేష్ , కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ
### ...జెడ్పీటిసి బెల్లం శ్రీనివాస్



**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** రానున్న ఎన్నికల్లో భారత దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని జెడ్పీటిసిల రాష్ట్ర సంఘ అధ్యక్షులు బెల్లం శ్రీనివాస్ తెలిపారు. రాహుల్ గాంధీ నిర్వహించిన భరత్ జోడో యాత్ర నేటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు దాదాపు 3800 కిలో మీటర్ల మేరకు నడిచి పేద ప్రజల కష్టాలను తెలుసుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామసహాయం అరవింద్ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరన్న, కాంగ్రెస్ నాయకులు షేక్.గోరేమియా, సోమయ్య, సుదర్శన్, తాటికొండ కిరణ్, వెంకటేశ్వర్లు, షేక్.నజీర్, రమేష్, నాగులు మీరా, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

## దేవాలయ నిర్మాణానికి ఎంఎల్ మెచ్చా శంకుస్థాపన



**అశ్వారావుపేట టౌన్, సెప్టెంబర్ 07(మనం న్యూస్ ):** అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని నందమూరి నగర్ లో శ్రీ ధర్మ శాస్త్ర చారిటబుల్ ట్రస్ట్ వారిచే శ్రీశ్రీశ్రీ పూర్ణ పుష్కలాంబ సమేత హరిహరిపుత్ర అయప్ప స్వామి వారి దేవాలయ నిర్మాణానికి ఎంఎల్ఏ మెచ్చా నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. అనంతరం ఐకేపీ వారి వ్యవసాయ పనిముట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి సిబ్బంది వారిని గుర్తించిన కేసీఆర్కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ, మాజీ జెడ్పీటీసీ, సర్పంచ్ లు, బిఆర్ఎస్ మండల నాయకులు పాల్గొన్నారు.

## షారోన్ మొబెల్ఎలక్ట్రానిక్ ను ప్రారంభించిన్ ఎమ్మెల్యే సండ్ర



**క ల్లూ ర ు ,** మండల కేంద్రంలోని యన్ యస్ పి నందు న ూత న ంగా ఏర్పాటు చేసిన షారోన్ మొబైల్ అండ్ ఎలక్ట్రానిక్ షాపును సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా యజమాని అద్దంకి బెనర్జీ (చంటి)ని వ్యాపార రంగంలో అత్యధిక లాభాలు గడించి ఆర్థికంగా స్థిరపడి కుటుంబానికి అండగా నిలవాలని సండ్ర ఆశీర్వదించారు. నమ్మకమైన వ్యాపారమే అభివృద్ధికి సరైన ఆయుధమని, కస్టమర్లకు ఆ నమ్మకాన్ని కలిగించాలని కోరారు. అనంతరం షాపులో అందుబాటులో ఉండే సర్వీసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. మొబైల్, ఎలక్ట్రానిక్ అమ్మకాలతో పాటు డిజిటల్ సేవా సర్వీసులు కూడా అందుబాటులో ఉన్నాయని మనీ ట్రాన్స్ ఫర్, విత్ డ్రా , ఆన్ లైన్ సేవలతో పాటు మొబైల్ కు ఈఎంఐ సౌకర్యం ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, బిఆర్ఎస్ యువజన నాయకులు పెడకంటి రామకృష్ణ, కప్పల బంధం సర్పంచ్ నందిగం ప్రసాద్, పెనుబల్లి ఎస్సి సెల్ అధ్యక్షులు కోట ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ఆర్టీసీ బస్టాండ్

...ప్రయాణికులకు ఇక్కట్లు

**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ఆర్టీసీ బస్టాండ్ కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా పడి ఉంది. దీని వల్ల ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆర్టీసీ బస్సులను రోడ్డు మధ్యలో ఆపి ప్రయాణికులను ఎక్కించుకుంటున్నారు. దీనివల్ల వాహనదారులకు ఇబ్బంది కలుగుతోంది. ట్రాఫిక్ అంతరాయమే కాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం కూడా ఉన్నది. పేరుకే మండల కేంద్రం.. ఏ వసతులు ఉండవు. ప్రజాప్రతినిధులు, అధికారులు పట్టించుకోరు. గ్రామసభల్లో మండల కేంద్రాన్ని తీర్చిదిద్దుతాం అలా చేస్తాం ఇలా చేస్తాం అని వాగ్దానాలు చేసి స్టేజి దిగిన వెంటనే మరిచిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. కొత్త ప్రయోజనాలు తేకపోయినా పర్వాలేదు,




నిరుపయోగంగా ఉన్న వాటిని పునరుద్ధరించే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్టాండ్ ని ఉపయోగం లోకి తీసుకురావాలని కోరుతున్నారు.

# అర్హులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

## సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా డిమాండ్

**తిరుమలాయపాలెం సెప్టెంబర్ 7 (మనం న్యూస్) :** గృహలక్ష్మి పథకంలో అర్హులైన పేదలకు ఇండ్లు, స్థలాలు, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ 5 లక్షలు ని ధులు మంజూరు చేయాలని బుధవారం తిరుమలాయపాలెం మండల తాహ సిల్దార్ కు సిపిఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ తరపున వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు బందెల వెంకయ్య మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాలు అధికారంలో ఉండి, పేదలకు కొత్తరేషన్ కార్డులు ఇవ్వలేదని, గృహలక్ష్మి ఇండ్ల మంజూరుకు కొత్త రేషన్ కార్డులు, ఓటర్ రికార్డులు అర్హత కలిగి ఉండాలని నిబంధనలు



పెట్టడం పేదలకు నష్టకరంగా తయారైందని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో గృహలక్ష్మి పథకాన్ని ప్రారంభించడం పేదల ఓట్లని దండుకోవటానికి పెట్టినట్లుగా ఉందని ఆయన విమర్శించారు. వినతిపత్రం సమర్పించిన ప్రతినిధి బృందంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా ఏఐ పీకే ఎంఎస్జిల్లా అధ్యక్షులు ఆర్ శివలింగం,అరునోదయ రాష్ట్ర నాయకులు ఆరెంపల వెంకన్న,ఏ ఐ పి కె ఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులుబానోత్ శంకర్,సంఘం మండల కార్యదర్శి పులుగుజ్జు వెంకటస్వామి,ఏ ఐ పి కె ఎం ఎస్ పాలేరు డివిజన్ అధ్యక్షులు సోమనపల్లి వెంకటేశ్వర్లు,పి వై ఎల్ డివిజన్ నాయకులు కాంపాటి రామారావు, తాళ్లపల్లి నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# గౌరిలపాడు తండాకు సి సి రోడ్లు

## ఎమ్మెల్యే కందాల చిత్రపటానికి పాలాభిషేకం

**కూసుమంచి,సెప్టెంబర్ 7(మనం న్యూస్) :** కూసుమంచి మండలంలోని గౌరిల్లపాడు తండా గ్రామపంచాయతీ పరిధిలోని గౌరిల్లాపాడు తండా ,అజ్మీర్ ,హీరో మాల్ తండా, బురెనిగుట్ట తండా ,చాంప్లా తండా ,గతము నుండి రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న తండాల ప్రజల అవసరాలను గుర్తించిన. పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి రోడ్లు మంజూరు చేయించారు. దీంతో నిధులను మంజూరు చేయించిన సందర్భంగా పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి చిత్రపటానికి తండావాసులు పాలాభిషేకం నిర్వహించారు. రోడ్లు మంజూరు కి కృషిచేసిన పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి కి తండా ప్రజలందరము రుణపడి ఉంటామని ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. బూరెన్ గుట్ట తండా నుండి గౌరిల్లా పాడు తండా వరకు (ఒక కోటి 30 లక్షలు లక్షల రూపాయలు) మరియు గౌరిల్లాపాడు తండా నుండి రాజుపేట వేణుగోపాలస్వామి గుడి వరకు ఒ(క కోటి 35 లక్షలు రూపాయల) రోడ్లు మంజూరు చేయడం జరిగిందని అన్నారు.రాష్ట్రంలో మూడోసారి హ్యాట్రిక్ తెరాస ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరుగుతుందని , రెండవసారి పాలేరు ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అత్యధిక ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని , ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరశురాం ,బూరెని గుట్ట తండా సర్పంచ్ మూడు కోట్ నాయక్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుల. మరియు గ్రామ ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

# గూడ్స్ ట్రైన్ కింద పడి వ్యక్తి మృతి

**మధిర, సెప్టెంబర్ 7(మనం న్యూస్):** గురువారం తెల్లవారుజామున సుమారు 04:30 గంటల సమయం కు ముందు మధిర - మోటమర్రి రైల్వే స్టేషన్ ఖమ్మం నంబర్ :528/18-20 వద్ద దిగువునకు



వెళ్ళు గూడ్స్ రైలు బండి క్రింద పడి పురుషుడు వయస్సు సుమారు 30 సంవత్సరాలు గల వ్యక్తి గూడ్స్ రైలు బండికి ఎదురుగా వచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు మధిర చెరుకుమల్లి వారి వీధిలో నివాసముంటున్న గూడెల్లి వెంకట నరసయ్యగా గుర్తింపు. ఇతను ప్రైవేటు ఎలక్ట్రికల్ వర్క్ చేస్తున్నట్లుగా తెలిసింది.






# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కోట రాంబాబు

**మధిర, సెప్టెంబర్7(మనం న్యూస్):** కాంగ్రెస్ జిల్లా నాయకులు కోట రాంబాబు నియోజకవర్గంలోని శుభకార్యాలలో పాల్గొన్నారు. మధిర లోని రెడ్డి గార్డెన్స్ దగ్గర ముక్కర రాజశేఖర్ రెడ్డి నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి మరియు వారి కుమార్తె కుమారుడు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. రెడ్డి గార్డెన్స్ నందు జరుగుతున్న డా. మేడి. నవీన్, డా.దివ్య ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమాల్లో కటికల సీతారామి రెడ్డి , యర్రగుంట రమేష్ , ముక్కర రామకృష్ణారెడ్డి , నెహ్రూ , నంద్రు శ్రీను, తదితరులు, పాల్గొన్నారు.

# పాత నేరస్తులకు అవగాహన

## -అనవసరమైన గొడవలకు పాల్పడితే జైలుకే: సీఐ



**ఎర్రుపాలెం, సెప్టెంబర్7(మనం న్యూస్):** ఎర్రుపాలెం పోలీస్ స్టేషన్ నందు గురువారం పాత నేరస్తులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మధిర సీఐ వసంత్ కుమార్ విచ్చేసి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఎటువంటి గొడవలకి తావివ్వొద్దని సూచించారు. ఏమైనా అనవసరమైన గొడవలకు పాల్పడితే వారికి జైలు శిక్ష విధించబడుతుందని తెలిపారు. భీమవరం, అయ్యవారిగూడెం గ్రామాల్లో గొడవలు గతంలో ఎక్కువగా జరిగాయని, ఆయా గ్రామాలలో ఉన్నటువంటి పాత నేరస్తులందరూ జాగ్రత్తగా ఉండాలని, ఎక్కడైనా ఏదైనా గొడవ జరిగినట్లు తెలిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రశాంతమైన వాతావరణంలో శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా ఈ సందర్భంగా సిఐ వసంత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ సురేష్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

## -పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన జడ్పీ చైర్మన్



**ఎర్రుపాలెం ,సెప్టెంబర్ 7 ( మనం న్యూస్):** ఎర్రుపాలెం, మీనవోలు, భీమవరం, పెద్ద గోపారం గ్రామం లో కాంగ్రెస్, టిడిపి పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి 200 కుటుంబాలు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు ఆధ్వర్యంలో చేరాయి. పార్టీ లో చేరిన వారికి జెడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు టిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్నివేళలా అండగా ఉంటామని , సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి నియోజకవర్గ స్థాయిలో పెద్ద ఎత్తున వేల సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నారని తెలిపారు. పార్టీ లో ఉన్న పాత వారు, కొత్త వారు కలిసి కట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు , బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన రవినాయక్

**కురవి, సెప్టెంబర్ 07 (మనం న్యూస్) :** కురవి మండలం సుదనపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్



నాయకులు కన్నెగంటి వెంకటరమణ మాతృమూర్తి భాగ్యమ్మ(85) గత కొన్ని రోజుల క్రితం పరమపదించగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్,బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు బండి యతిరాజ్, బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,ఎస్ టి సెల్ కురవి మండల అధ్యక్షులు బానోత్ రాము, తదితరులున్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తుమ్మల



**కూసుమంచి,సెప్టెంబర్ 7(మనం న్యూస్):** మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాలేరు నియోజకవర్గ పర్యటనలో సందర్భంగా కూసుమంచి మండల పాలేరు గ్రామానికి చెందిన గోపే లక్ష్మ నారాయణ (కానిస్టేబుల్) వెడ్స్ ఉమా ల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే సండ్ర



**కల్లూరు టౌన్, సెప్టెంబర్ 7(మనం న్యూస్):** ఇటీవల జరిగిన నీట్ పరీక్ష లో ఎంబీబీఎస్ సీట్లు సాధించిన కల్లూరు పట్టణ పరిధిలో ఉన్న శాంతి నగర్ కు చెందిన కొత్తపల్లి వంశీ , ఖమ్మంపాటి అమూల్య లను గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వారి గృహాలకు వెళ్లి సన్మానించి స్వీట్స్ తినిపించారు. అనంతరం వంశీ తల్లి దండ్రులు కొత్తపల్లి వెంకటేశ్వర్లు( వార్డు సభ్యులు) అమూల్య తల్లి దండ్రులు ఖమ్మం పాటి కృష్ణ లను అభినందించారు. ఇలాంటి గొప్ప స్థాయిలో విద్యార్థులు నియోజక వర్గంలో రాణించాలని కోరారు .ఈ కార్యక్రమంలో బీఆర్యేస్ నాయకులు , కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## చెన్ను వెంకటరమణ ను పరామర్శించిన రాయల



**కూసుమంచి, సెప్టెంబర్ 7(మనం న్యూస్):** హైదరాబాద్ మలక్ పేట యశోద హాస్పిటల్ లో పాము కాటు కు గురై చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం కూసుమంచి గ్రామానికి చెందిన చెన్ను వెంకటరమణ ను టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు పరామర్శించారు. మనలో పోరాటం ధైర్యాన్ని నింపిందని ,ఆ ధైర్యమే ప్రమాదం నుండి బయటపడేసిందని కొనియాడారు. ఆయురారోగ్యాలతోటి దేవుడి దయవలన వెంకటరమణ ప్రాణాపాయం నుండి బయటపడినందుకు సంతోషం వ్యక్తం చేశారు ,ఈ కార్యక్రమంలో మంకెన శ్రీనివాసరావు ,చెన్ను రవి, చిన్ను యాదగిరి ,చెన్నుకోటయ్య , తదితరులు పాల్గొన్నారు.

## శివసేన ఆధ్వర్యంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు...



**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 07 (మనం న్యూస్) :** మండల పరిధిలో గల అబ్బుగూడెం గ్రామంలో శివసేన అధ్యక్షుడు చిలుకూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చెరుకూరు ప్రసాదు, సేవా తిరుపతిరావు, ఆకుల నాగేశ్వరావు, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, తుమ్మూరి వెంకటరెడ్డి, నేలపట్ల శ్రీనివాస్ రెడ్డి, కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రేగా



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని తాళ్ల గోమ్మూరు గ్రామ పంచాయతీలోని శ్రీ సత్యనారాయణ స్వామి ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ మండల నాయకులు గుంటపల్లి రామకృష్ణ ఆహ్వానం మేరకు తన సోదరుడు అన్వేష్,శ్రీరేఖ ల వివాహ వేడుకకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. రేగా వెంట బూర్గంపహాడ్ మండల జెడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత దంపతులు, బూర్గంపహాడ్ సర్పంచ్ సిరిపురం స్వప్న దంపతులు, పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# పొంగులేటి దమ్ముంటే అసెంబ్లీ గేటు దాటాలి

### చరిత్ర హీనుల గురించి మాట్లాడాల్సిన అవసరం లేదు
### తుమ్మలకు కేసీఆర్ ఏ గౌరవం ఇచ్చారో ఆయనకు తెలుసు
### కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ అసత్య ప్రచారాలుః ఎమ్మెల్సీ తాతా మధు



**అశ్వారావుపేట, టౌన్ సెప్టెంబర్ 07(మనం న్యూస్):** ప్రజాక్షేత్రంలో ఉన్నప్పుడు బాధ్యతారహితమైనటువంటి మాటలను మాట్లాడకూడదని, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒక్కరిని కూడా అసెంబ్లీ గేటు కూడా దాటనివ్వనని అహంకార పూరితమైనటువంటి మాటలు మాట్లాడారని, దమ్ముంటే పొంగులేటి అసెంబ్లీ గేటు దాటాలని ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. గురువారం అశ్వారావుపేట క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మచ్చా నాగేశ్వరరావు తో కలిసి విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పార్టీ మారతారన్న విషయంపై ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ మారకుండా చేయాల్సిన ప్రయత్నాలు అన్ని చేయించారని తరువాత నిర్ణయం ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నట్లు తెలిపారు. తుమ్మలకు కెసిఆర్ ఏ గౌరవం ఇచ్చారు ఆయన ఆత్మసాక్షికే తెలియాలి అన్నారు. తుమ్మల నిర్ణయం అనంతరం ఇదే విషయంపై మాట్లాడదామని స్పష్టం చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా ముఖ్యమంత్రితో నేరుగా మాట్లాడి రెండు వందల కోట్ల రూపాయల అభివృద్ధి పనులను తీసుకురావటం మామూలు విషయం కాదన్నారు. ఆదివాసీల ఆత్మగౌరవాని దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి పోడు హక్కు పత్రాలను వారికి అందజేసి మాట నిలబెట్టుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పొంతనలేని మాటలు మాట్లాడుతున్నారని పార్లమెంటులో కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయలు అవినీతి జరిగిందని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి 35 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే లక్ష కోట్లు అవినీతి ఎలా జరిగిందని ప్రశ్నించారు. ఐటి రంగంలో హైదరాబాద్ గచ్చిబౌలి మరో అమెరికాలా ఉంటుందని అభివృద్ధికి తెలంగాణ దిక్సూచి మారిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి నాయకులు మందపాటి రాజమోహన్ రెడ్డి, సూర్యప్రకాశరావు, జూపల్లి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ శక్తులకు రాయితీలు- పేదలపై భారాలు

### కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన



**భద్రాచలం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్ ):** కేంద్రంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం పేదలపై పన్నుల భారం మోపుతూ, కార్పోరేట్ శక్తులకు రాయితీలు కల్పిస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు విమర్శించారు. సిపిఎం కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత సంపన్నులకు కొమ్ముకాస్తూ పేదవారిపై అన్ని రకాలుగా భారాలు మోపుతున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకీ నిత్యవసర సరుకుల ధరలు హద్దు అదుపు లేకుండా పెరుగుతున్నాయని, బియ్యం, పప్పు,ఉప్పు కూరగాయలు, నూనె ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. వెంటనే ధరల్ని తగ్గించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రానున్న కాలంలో సిపిఎం ప్రజా ఉద్యమాలను నిర్మిస్తోందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లిక్కి బాలరాజు, పార్టీ సీనియర్ నాయకులు బి బి జి తిలక్, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బుఖ్య రమేష్,ఎం రేణుక, ఎస్ గంగ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి ,బండారు శరత్ బాబు, వై వెంకట రామారావు నాయకులు సత్య తదితరులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర పోలీస్ అధికారుల సమావేశం

**అశ్వారావుపేట, టౌన్ సెప్టెంబర్ 07 (మనం న్యూస్ ):** తెలంగాణ ఎలక్షన్ కమిషన్ డిజిపి ఆదేశానుసారం అశ్వారావుపేట లో గురువారం పాల్వంచ డిఎస్పి వెంకటేష్ ఆధ్వర్యంలో అంతర్రాష్ట్ర పోలీస్ అధికారుల సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. డి.ఎస్.పి వెంకటేష్ రాష్ట్ర సరిహద్దుల యందు చెక్పోస్టుల ఏర్పాటు ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఎన్నికలకు సంబంధించి పాటించవలసిన విధివిధానాలను సమీక్ష సమావేశానికి హాజరైన తెలంగాణ, ఏపీ సరిహద్దు ప్రాంతాల పోలీసు ఉన్నతాధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీలోని జంగారెడ్డిగూడెం డిఎస్పి ధనుంజయ్, నూజివీడు డిఎస్పి అశోక్ కుమార్, కల్లూరు ఏసిపి రామానుజన్, అశ్వారావుపేట , పాల్వంచ, సత్తుపల్లి, జీనుగుమిల్లి సిఐలు కరుణాకర్, వినయ్ కుమార్, మోహన్ బాబు, వెంకటేశ్వరరావు ఆర్కే బాబు అశ్వారావుపేట ఎక్సైజ్ సీఐ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జూడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా సంబరాలు



**అశ్వారావుపేట, టౌన్ సెప్టెంబర్ 07 (మనం న్యూస్ ):** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర ఏడాది పూర్తయిన సందర్భంగా గురువారం అశ్వారావుపేట టౌన్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు భారీ ర్యాలీ నిర్వహించి రింగ్ రోడ్ సెంటర్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా తాటి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి పేదల స్థితిగతుల పై రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్ర మంచి రెస్పాన్స్ వచ్చి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వెన్నులో వణుకు పుట్టించింది అన్నారు. రాహుల్ గాంధీ సారథ్యంలో దేశమంతా కాంగ్రెస్ పార్టీ గాలి బలంగా ఇస్తుందన్నారు. తద్వారా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పేదల సమస్యలు పరిష్కారానికి మార్గం చూపుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు,జేష్ఠ సత్యనారాయణ చౌదరి, పోసి తదితరులు పాల్గొన్నారు.

# భారత్ జోడోయాత్ర వార్షికోత్సవం సందర్భంగా భారీ ర్యాలీ

## ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఆశావాహులు



**మణుగూరు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్) :** రాహుల్‌గాంధీ చేసిన భారత్ జోడో యాత్ర ఏడాదైన సందర్భంగా మణుగూరులో మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మణుగూరు మెయిన్ రోడ్ అంబేద్కర్ సెంటర్ నుండి తెలంగాణ చౌరస్తా మీదగా సురక్ష బస్టాండ్ వరకు పాదయాత్ర ద్వారా భారీ ర్యాలీ చేపట్టారు. మరోవైపు పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కూడా భారత్ జోడో యాత్ర ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పినపాక నియోజకవర్గం మండల కేంద్రమైన మణుగూరు నందు పాదయాత్రగా సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని దీవిస్తారని అన్నారు. ఈ తుపాకి రాముడు మాటలను నమ్మి ప్రజలు రెండుసార్లు అధికారాన్ని ఇచ్చారని, దోచుకొని దాచుకో అన్న రీతిలో పాలన కొనసాగిస్తున్నారని దీనివల్ల ప్రజలు ఎంతగానో ఇబ్బంది పడుతున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వరంగల్ రైతు డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, వంటగ్యాస్ 500 కే వంటి పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలిగే పనులు చేస్తుందన్నారు.



**ఆశావాహుల హడావుడి..**

భారత్ జోడో యాత్ర ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా పినపాక నియోజకవర్గం లో హడావుడి ఎక్కువ అయిపోయింది. పినపాక నియోజకవర్గం అసెంబ్లీ టికెట్ కోసం 17 మంది ఆశావాహులు అప్లికేషన్ పెట్టిన విషయం తెలిసిందే ఇది ఇలా ఉండగా నియోజకవర్గ మండల కేంద్రమైన మణుగూరు నందు ఆశావాహులు ఒకరి మీద ఒకరు పోటీ పడుతూ జన సమీకరణ చేస్తూ పాదయాత్ర ద్వారా జోడోయాత్ర వార్షికోత్సవానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ టికెట్ ఆశావాహులు కాటిబోయిన నాగేశ్వరరావు, తొలెం నాగేశ్వరావు, వుకే మద్దరాజు, చందా సంతోష్, తుళ్ళూరు బ్రహ్మయ్య ,కె.వి.రావు, పుచ్చకాయల శంకర్, కట్యూరు శ్రీను, చందా లింగయ్య, పినపాక మండల అధ్యక్షుడు రామనాథం, కరకగూడెం మండల అధ్యక్షుడు ఇక్బాల్ హుస్సేన్, అశ్వాపురం సొసైటీ చైర్మన్ మధుసూదన్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు షరీపుద్దీన్, పర్వత నరేష్ ,ఎంపీటీసీ కమటం నరేష్, అశ్వాపురం ముత్తినేని సుజాత, వాసు, సర్పంచ్ తరుణ్ రెడ్డి, చింతల కృష్ణ, బల్లెం సురేష్, వెంకట్రావు గౌడ్, నాగేంద్ర, శివ , నవీన్ ఇంకా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత వృత్తి శిక్షణ తరగతులను ప్రారంభం

## ప్రారంభించిన సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలు ఎం మధుర వాణి షాలెంరాజు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనంప్రతినిధి) :** కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు ఎం. మధుర వాణి షాలెంరాజు ప్రారంభించారు. కొత్తగూడెం, ఆర్.సి.ఓ.ఏ క్లబ్ లో గురువారం రుద్రంపూర్, గౌతంపూర్ రామవరం సేవా సభ్యులతో ఉచిత వృత్తి శిక్షణ తరగతులను కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవ సమితి అధ్యక్షురాలు ఎం. మధుర వాణి షాలెం రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మొదటిగా కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి అధ్యక్షురాలికి సేవా సెక్రటరీలు పుష్పగుచ్చంతో ఆహ్వానం పలికారు. అనంతరం మధురవాణి మాట్లాడుతూ, సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. సింగరేణి సేవా సమితి ద్వారా ఈ ఉచిత వృత్తి శిక్షణ తరగతులకు హాజరై నిరుద్యోగ మహిళలు, గృహిణులు వారి కుటుంబాలకు ఆర్థిక లబ్ధిని చేకూర్చాలన్నారు. సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధిని శిక్షణను పొంది ఆర్థిక లబ్ధిని పొందవలసిందిగా సేవా సభ్యులకు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా పర్సనల్ మేనేజర్ డి. కిరణ్ బాబు, లేడీస్ క్లబ్ సెక్రటరీ అనిత, ఫాతిమా రజాక్, సీనియర్ పిఓ. జి. సంఘమిత్ర, సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ సిహెచ్. సాగర్, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ రామాల ప్రసాద్, సింగరేణి సేవా సెక్రటరీ ఆదిలక్ష్మి, శిక్షణ తరగతులు ఇచ్చు ఫ్యాకల్టీ మరియు ఇతర సేవ సభ్యులు పాల్గొన్నారు.

# చింతలచెరువు ఆత్మ లింగేశ్వర స్వామి లయంలో కోటిలింగాల అభిషేకం

**పాల్వంచ, సెప్టెంబర్ 7 (మనం న్యూస్) :** పాత పాల్వంచ చింతలచెరువు ఆత్మ లింగేశ్వర స్వామి ఆలయంలో ఆరో రోజు కోటిలింగాల అభిషేకంలో భాగంగా అరుదైన మహా మహిమాన్వితమైన ఈశ్వర సేవ భాగం భాగ్యం లో శ్రావణమాసం తమ మిత్ర మండల కి దక్కిందని వ్యవస్థాపకురాలు కంచర్ల విమల అన్నారు. ఈ నెల 30 తేదీ వరకు కాశీలో జరిగే కోటిలింగాల పార్థ వ శివ లింగాల అభిషేకం మీ స్వ హస్థలతో తయారుగాంచిన వాటిని కూడా అందించాలనే తపనతో ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మచ్చ శ్రీనివాసరావు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకులు జితేంద్ర సంపూర్ణ మహిళా భక్తులు కంచర్ల విమల రాహూరి ప్రసన్న బచ్చు హరీష విజయ శ్రీలత తాళ్లూరి నీలిమ నిర్మల స్వప్న విశ్వాంబరి, శ్రీదేవి, మంజుల, శ్రీలక్ష్మి, పావని, ఇందిరా ,,దుర్గ, సునీత, మహాలక్ష్మి శైలజ ,శమంతకమణి ,కళ్యాణి, కేసుపాక వెంకటేశ్వర్లు, కంచర్ల సర్వేశ్వరరావు ,తదితరులు పాల్గొన్నారు.



# భారత్ జోడో యాత్ర వార్షికోత్సవం సందర్భంగా పాదయాత్ర

**అశ్వాపురం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్) :** అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు నుండి అశ్వాపురం వరకు బట్ట విజయ గాంధీ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా విజయ గాంధీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని దీవిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వరంగల్ రైతు డిక్లరేషన్, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్, వంటగ్యాస్ 500 కే వంటి పథకాల ద్వారా ప్రజలకు ఎంతో మేలు కలిగే విధంగా కాంగ్రెస్ పార్టీ నిర్ణయాలు తీసుకుందన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భిక్షమయ్య పాల్గొన్నారు

# మండలంలో దొంగలు హల్చల్....

**అన్నపురెడ్డిపల్లి, సెప్టెంబర్ 07 ( మనం న్యూస్):** మండలంలో వరుస దొంగతనాలతో దొంగలు హల్చల్ చేస్తున్నారు. మండల కేంద్రంలో మంగవారం ద్విచక్ర వాహనం పోగా, బుధవారం రాత్రి 8 ఐరన్ రాడ్లు, సెంట్రింగ్ ప్లేట్స్ దొంగతనం జరిగిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గురువారం సీతారామ కెనాల్ సైట్ ఇంజనీర్ ఆయాల సుబ్బారెడ్డి ఫిర్యాదుతో వెలుగులోకి వచ్చింది. సుమారు వాటి విలువ 32000 ఉంటుంది. ఎస్ఐ షాహీనా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరసన



**బూర్గంపహాడ్, సెప్టెంబర్ 7(మనం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బూర్గంపహాడ్ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్రం నిత్యావసర సరుకులు దారుణంగా పెంచారని, వంట గ్యాస్ బిజెపి అధికారంలోకి రాకముందు 2014లో 410 ఉందని, ఇప్పుడు బిజెపి అధికారంలో కి వచ్చాక 1250 పెంచి కంటి తుడుపు చర్యగా 200 తగ్గించి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ప్రజల పైన మోపి కార్పొరేటు శక్తులకి ప్రజల సొమ్మని కోట్ల రూపాయలు వారికి ఒప్ప చెబుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాపినేని సరోజన, ఎస్కె అబీద, భయ్యా రాము రాయల వెంకటేశ్వర్లు బర్ల తిరపతయ్య బోళ్ల ధర్మ ఝాన్సీ ఉపేందర్ మల్లికార్జున్ లక్ష్మీ మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల చదువుకు ఆర్థిక సాయం అందించిన సాగర్ దంపతులు



**భద్రాచలం,సెప్టెంబర్ 7( మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యవర్గ సభ్యులు బచ్చు సాగర్ సతీమణి రూపశ్రీ జన్మదినోత్సవం సందర్భంగా పెయింటర్ వృత్తి లో వున్న సునీల్ పిల్లలు చిరంజీవి శృతి, ప్రశాంత్ లకు విద్య నిమిత్తం రూ 5,000 ఆర్థిక సహాయాన్ని జిల్లా మహాసభ అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చారుగుళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బచ్చు సాగర్ దానగుణాన్ని ప్రశంసించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి నాళ్ళ సాయచంద్, వాసవి ఆలయం అధ్యక్షులు పచ్చిపులుసు వెంకట సుబ్బారావు,అంపోలు చిరంజీవి పాల్గొన్నారు.

# అండగా ఉంటా అధైర్య పడకండి

## రవి దశదినకర్మలకు హాజరైన పినపాక ఎమ్మెల్యే రేగా. కాంతారావు

**కరకగూడెం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని పాపాయిగూడెం గ్రామానికి చెందిన పోలేబోయిన రవి(మాస్) కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. గురువారం ఆయన దశదినకర్మలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదారిస్తూ అధైర్య పడకండి అండగా ఉంటా అంటూ కంటతడి తుడిచారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అళ్ళపల్లి మండల అధ్యక్షులు పాయం.నరసింహారావు, కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి, అళ్ళపల్లి జెడ్పిటిసి కొమరం హనుమంతరావు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలేబోయిన రవి కుటుంబానికి అండగా నిలిచిన వాలీబాల్ క్రీడాకారులు



**కరకగూడెం సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** మండల పరిధిలోని పాపాయిగూడెం గ్రామానికి చెందిన పోలేబోయిన రవి ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న వాలీబాల్ క్రీడాకారులు ఆయన దశాదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. రవి వాలీబాల్ క్రీడాకారుడు కావడంతో తోటి క్రీడాకారులు దశదినకర్మలకు హాజరై 12,800 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో గొగ్గలి.క్రిష్ణ, పోలెబోయిన. గణేష్, పోలెబోయిన. నరసింహారావు, కొమరం.రవి,పోలెబోయిన. క్రిష్ణంరాజు,పోలెబోయిన. దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ

## పాల్గొన్న జారె ఆదినారాయణ



**దమ్మపేట, సెప్టెంబర్ 7(మనం న్యూస్) :** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి చేసు కున్న సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వ హించారు. ఈ సందర్భంగా దమ్మపేటలో వైస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ నాయకులు జారె ఆదినారాయణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో, వచ్చే ఎన్నికల్లో, రాష్ట్రం లో, దేశంలో ,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్య ప్రసాద్ , మండలం మహిళా అధ్యక్షురాలు ఏసుమణి , మాజీ ఎంపీపి పానుగంటి సత్యం ,కక్కిరాల రమేష్ చిన్న శెట్టి యుగంధర్ రావు పెద్ద బాబు , పూనెం వెంకటేశ్వరరావు ,చక్కిరాల మల్లేశ్వరరావు , ఎంపీటీసీ నాయుడు శ్రీను ,, చామర్తి గోపీ శాస్త్రి , పర్వతనేని ప్రసాద్ సుగసాని శ్రీధర్ బాబు, రావు పండు ,,సాయిల నర్సి ,రొయ్యల కుమార్ ,గుర్రం మల్లేష్ ,జట్టి వెంకటేశ్వరరావు ,కొయ్యల ప్రసాద్ మడకం రాజేష్ పెనుబల్లి వెంకటేష్, వంకా జానకిరాముడు,పొట్టా శివ ,తాటి రాము మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# బిజెపి టికెట్ కోసం ఓబిసి నేత ఆకుల నాగేశ్వరరావు గౌడ్ దరఖాస్తు



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గానికి బిజెపి టికెట్ తనకు కేటాయించాలని కోరుతూ, జిల్లా బిజెపి ఓబీసీ నాయకులు ఆకుల నాగేశ్వరావు గౌడ్ గురువారం హైదరాబాద్ నాంపల్లిలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గంలో తనకు అవకాశం ఇచ్చినట్లయితే బీసీలు ఎక్కువగా ఉన్న ఈ నియోజకవర్గం నుండి తప్పక గెలుస్తానని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. అన్ని సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని, కొత్తగూడెం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ తరపున, కొత్తగూడెం నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు తనకు అవకాశం కల్పించాలని ఆకుల నాగేశ్వరావు గౌడ్ బిజెపి రాష్ట్ర నాయకత్వాన్ని కోరారు. ప్రజా ఉద్యమాలతో పాటు బీసీ ఉద్యమాల్లో, తెలంగాణ ఉద్యమంలో కిలకంగా పనిచేసి, పలు సంఘ కార్యక్రమాలు నిర్వహించి, ప్రజా సంబంధాలు కలిగిన వ్యక్తిగా కొత్తగూడెం అసెంబ్లీ బిజెపి అభ్యర్థిగా ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు.

# గైర్హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్

**మణుగూరు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)** : మణుగూరు ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం, రామచందర్ ఆదేశంతో గైర్హాజరుఉద్యోగులకు వారి కుటుంబ సభ్యుల సమక్షంలో కొండాపురం గని నందు గురువారం నాడు ఉదయం కేన్సిలింగ్ నిర్వహించారు. 2023 సంవత్సరం నందు మణుగూరు ఏరియా లోని కేపియూజి గని నందు విధులకు గైర్హాజరవుతున్న 07 ఉద్యోగులను గుర్తించి ఆ ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించి విధులకు హాజరు కాకపోవడానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏజిఎం(కేపీయూజి) వీరభద్ర రావు మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో విధులకు గైర్హాజరు కావడం వలన వ్యక్తిగతంగా వేతనాలు కోల్పోవ్వడంతో పాటు ఉత్పత్తి పరంగా సంస్థకు నష్టం వాటిల్లడం. జరుగుతుందన్నారు. వ్యక్తిగత పనులు, అనారోగ్య సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకోవస్తే పరిష్కరించే అవకాశం ఉందన్నారు. డిజిఎం(పర్సనల్) ఎస్ రమేశ్ మాట్లాడుతూ సింగరేణి లాంటి ప్రభుత్వ సంస్థలో ఉద్యోగం లభించడం గొప్ప అదృష్టవంతంగా భావించవలసినదిగా తెలిపినారు. అనంతరం ఆ ఉద్యోగులకు నెలకు 20 మాస్టర్లకు తగ్గకుండా పని చేసి చూపిస్తామని హామీ ఇచ్చి హామీ పత్రము కూడా సమర్పించి వెళ్ళారు.ఈ కార్యక్రమలలో ఏజెంట్ కొండాపురం వీరభద్ర రావు, డిజిఎం (పర్సనల్) సలగల రమేశ్, ఇందార్జ్ మేనేజర్ మధు బాబు , సీనియర్ పర్సనల్ అధికారులు వి రామేశ్వర రావు, డి నరేశ్, కొండాపురంసెక్రటరీ(టిబిజికెఎస్) నాగెల్లి వెంకట్ పాల్గొన్నారు



# దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోంది

## – టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ

## – పోస్టాఫీస్ సెంటర్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ



**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనంప్రతినిధి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో ఏఐసిసి పిసిసి ఆదేశాల మేరకు, గురువారం బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం నుండి పోస్టాఫీసు అంబేద్కర్ సెంటర్ వరకు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అధ్వర్యంలో, భారత్ జోడోయాత్ర నేటికీ ఏడాది పూర్తయిన సందర్భంగా వేడుకల్లో భాగంగా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ కార్యక్రమములో ఎడవల్లి కృష్ణ ముందుగా అమరవీరుల స్థూపం వద్ద నివళులర్పించారు అనంతరం ర్యాలీ నిర్వహించి పోస్టాఫీసు సెంటర్ వరకు వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం ఎడవల్లి మాట్లాడుతూ, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ గాలివీస్తుందని రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ తుఫానులో మిగతా పార్టీలు కొట్టుకొని పోవడం ఖాయమని ఎడవల్లి జ్యోతిష్యం చెప్పారు. కాబోయే ప్రధాని రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు విజయవంతంగా ముగిసిందని, ఈ యాత్రలో రాహుల్ ఇప్పుడు ఉన్న బి.జే.పి, బి.అర్.యస్ ప్రభుత్వాలు ప్రజలను ఏవిధంగా ఇబ్బంది పెడుతున్నాయో దగ్గర నుండి చూశారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే తమ బాధలు కష్టాలు తొలుగుతాయని ప్రజలు రాహుల్ కి వారి గోడువెళ్లబోసుకున్నారని ఎడవల్లి తెలిపారు. రాహుల్ యాత్ర వల్ల దేశంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో కొత్త జోష్ నింపిందని,దేశంలో రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్, ఎవరు ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా అఖండ మెజారిటీతో కాంగ్రెస్ గెలుపు తథ్యమని ఎడవల్లి జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, పాల్వంచ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్,పట్టణ బీసీ సెల్ అద్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, ఐఎన్ టియుసి జిల్లా నాయకులు జెలిల్, చుంచుపల్లి బీసీ సెల్ అద్యక్షులు సిరంగి శ్రీనివాస్, పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కళ్ళేపల్లి రాజు, లక్ష్మీదేవిపల్లి యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్,దన్బాద్ సునీల్, మైనార్టీ పట్టణ అధ్యక్షురాలు జరిన, మైనార్టీ నాయకులు అక్బర్, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, బీసీ సెల్ నాయకులు పాంచాల నాగభూషణం, జక్కుల శ్రీనివాస్, పాల్వంచ పట్టణ మైనార్టీ నాయకులు చాంద్ పాషా, పాల్వంచ పట్టణ బీసీ సెల్ అద్యక్షులు చారి, సీనియర్ నాయకులు సుబ్బా రెడ్డి, పాల్వంచ మండల నాయకులు కట్ట సోమయ్య, సారంగపాణి, మన్నే శ్రీను, బత్తుల వెంకటేశ్వరరావు, నియోజకవర్గ మైనార్టీ జనరల్ సెక్రెటరీ గులాం మతిన్, రాజ శేఖర్, కుషాల్, మన్ సింగ్,నాగేంద్ర నాయుడు, గడ్డిగుట్ట నరేష్, పవన్, ఆదర్ష్, లోగానీ మురళి, అంతోటి రాజు, రఘు నాథ్, సాయి, భాను, ఫైజుద్దిన్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భారీగా పాల్గొన్నారు.

# ఇల్లందులో కాంగ్రెస్ భారీ ర్యాలీ

## పాల్గొన్న జెడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య



**ఇల్లందు సెప్టెంబర్ 07 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ పరిధిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్, మండల అధ్యక్షులు పులి సైదులు అధ్యక్షతన గురువారం కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో ర్యాలీ నిర్వహించారు. కరెంట్ ఆఫీస్ ఏరియా నుండి జెకె జగదాంబ సెంటర్, పాత బస్టాండ్, కొత్త బస్టాండ్, గోవింద్ సెంటర్, మీదుగా కొత్త బస్టాండ్ ప్రాంగణంలో సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత జడ్పీ ఛైర్మన్ కోరం కనకయ్య హాజరై ప్రసంగించారు. రాహుల్ గాంధీ గత సంవత్సరం సెప్టెంబర్ 7వ తారీఖున కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు పాదయాత్ర చేసి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. కుల మత ప్రాంతాలకు అతీతంగా ప్రజల సమస్యల్ని తెలుసుకుంటూ ఐక్యమత్యంతో కలిసి మెలిసి సోదర భావంతో ఉండాలని రాహుల్‌గాంధీ యాత్ర చేసినట్లు తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని ప్రజలంతా గమనించి ఈ బీజేపీ ప్రభుత్వాన్ని పారదోలాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గుగులోతు రవి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎండి జాఫర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎట్టి హరికృష్ణ, పట్టణ ఉపాధ్యక్షులు ఐజాక్, సైదమ్మ, కార్యదర్శి వాసుదేవ్, బీసీ సెల్ నాయకులు ఆవుదుర్తి శంకర్, ఎస్టీ సెల్ నాయకులు వాంకుడోత్ నాగరాజ్, మైనారిటీ నాయకులు మసూద్, ఐ ఎన్ టి యు సి నాయకులు ఎండి మహబూబ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందకిషోర్, వచ్చా ఎంకన్న, గొడుగు వేణు, కే లక్ష్మణరావు, బోళ్ళ సూర్యం, బడుగు సాంబమూర్తి, బంకు శీను, రాము, భార్గవ్, సంపత్, మహిళా నాయకులు చెంచమ్మ, వీరు, పద్మ, ఇంకా ఇతరులు పాల్గొన్నారు....

# లోక్అదాలత్ ద్వారా 43 కేసులు పరిష్కారం: ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎం .వెంకటేశ్వర్లు



**మణుగూరు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్)** : మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో జాతీయా లోక్ అదాలత్ నేపద్యంలో గురువారం నిర్వహించిన ప్రీ లోక్ అదాలత్ లో 43 కేసులు పరిష్కారమయ్యాయి. వీటిలో మణుగూరు పోలీస్ స్టేషన్ కు చెందిన 4 కేసులు, అశ్వాపురం పోలీస్ స్టేషన్ కు చెందిన 7 కేసులు, ఏడూళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ కు సంబంధించిన 9 కేస లతోపాటు 29 డ్రంకన్ డ్రైవ్, పెట్టీ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ ఎం. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా ప్రీ. లోక్ అదాలత్లను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకుని విలువైన సమయాన్ని, ఖర్చులను ఆదా చేసుకోవాలని సూచించారు. నేడు శుక్రారం కూడా ఉచిత లోక్ అదాలత్ ను నిర్వహించ మన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్య కుడు మేదరమెట్ల శ్రీనివాసరావు, లోక్ అదాలత్ సభ్యురాలు న్యాయవాది సిహెచ్ సరస్వతి. లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది సర్వేశ్వరరావు, మాజి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుర్మ విజయ రావు, న్యాయవాది జాడే చొక్కయ్య, వాసవి,రుద్ర వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం వీ టీ సీ. లలో కాంట్రాక్టు ఉద్యోగులను నియమించొద్దు : ఏఐటియుసి

**ఇల్లందు, సెప్టెంబర్ 07 (మనం న్యూస్):** ఇల్లందు సింగరేణి కంపెనీ లో కొత్తగా ఉద్యోగం పొందె కార్మికులకు శిక్షణ ఇచ్చే ఎంవీటీసీలలో కాంట్రాక్టు ఉద్యోగులను నియమించెందుకు కంపెనీ ఉత్తర్వులు జారీచేసింది. అట్టి ఉత్తర్వులో సింగరేణి లో గతంలో అధికారులుగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన వారిని అర్హులు గా గుర్తించి వారని నియమించేందుకు ఉత్తర్వులు జారీచేసింది అట్టి ఉత్తర్వులను ఎఐటియుసి వ్యతిరేకిస్తూన్నామని డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్ లు తీవ్రంగా ఖండించారు. సింగరేణి లో అనుభవం ఉన్న సీనియర్ మైనింగ్ సిబ్బంది ఉండగా వారిని వివిధ ఖాళీగా ఉన్న చొట భర్తిచేయాలి సింగరేణి లో వివిధ ఆనారోగ్య కారణాలవలన అన్ ఫిట్ అయి సర్వేస్ లో జనరల్ మజ్దూర్ లు గా చేయకుండా వారికి సూటబుల్ జాబ్ ఇస్తు ఎంవీటీసీలలో నియమించాలని వారు డిమాండ్ చేశారు. కానీ యాజమాన్యం ఏకపక్షంగా యునీయన్లు సంప్రదించకుండా ఇలా ఉత్తర్వులు జారీ చేయడం ఏమిటి అని ప్రశ్నించారు. యాజమాన్యం జారీ చేసిన నష్టదాయకమైన,రక్షణ చర్యలకు విఘాతం కలిగించే సర్క్యులర్,నుఉపసంహరించాలని డిమాండ్ చేస్తూ కంపెనిలొ ఉన్న సీనియర్ మైనింగ్ సిబ్బంది ద్వారా నియమించాలని విశ్రాంత అధికారులును విధులకు తీసుంటే మైనింగ్ స్టాఫ్ సిబ్బంది పక్షాన ఎఐటియుసి ప్రత్యక్ష పొరాటాలకు పూనుకుంటామని హెచ్చరించారు. యాజమాన్యం చీకటి నిర్బంధ సర్క్యులర్ లను తెస్తావుంటే గుర్తింపు సంఘం టిబిజికేఎస్ నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోంది అని నిందించారు. వారి మౌనం వేనుక పరోక్షంగా ఉత్తర్వులనుసమర్థిస్తున్నట్లుందని వారు విమర్శించారు. మైనింగ్ స్టాఫ్ కు అండగా ఎఐటియుసి వుంటుందని ప్రకటన ద్వారా వారు తెలియజేశారు. రాజ పాలెం స్పందించకపోతే ఏఐటీయూసీ పోరాటానికి సిద్ధంగా ఉంటుందని ఈ సందర్భంగా యాజమాన్యాన్ని హెచ్చరించారు.....





## త్వరలోనే రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తా

### వర్షాలకు కోతకు గురైన బ్రిడ్జిని పరిశీలించిన రేగా

**కరకగూడెం, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** గత నెలలో వచ్చిన భారీ వర్షాల కారణంగా కరకగూడెం నుండి చిరుమళ్ళ వైపు వెళ్లే పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జి చిరుమళ్ళ వైపు కోతకు గురి కావడంతో తోలత చిరుమళ్ళ, రాయనిపేట, కౌలురు, పోలకమ్మతోగు, అరెంవారిగుంపు,వట్టంవారిగుంపు ప్రజలతో ప్రత్యేక సమావేశం అనంతరం గురువారం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పినపాక ఎమ్మెల్యే, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలోనే బ్రిడ్జి మరమ్మత్తులు చేపట్టి ప్రజలకు రవాణా సౌకర్యం అందుబాటులోకి తీసుకొస్తానని ఎవరు కూడా అధైర్య పడద్దని అండగా ఉంటానని తెలిపారు. అలాగే గతంలో ఏ పాలకులు పట్టించకపోవడంతో మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొంది ఏళ్ల నాటి బ్రిడ్జ్ కలను సహకారం చేసింది నేనేనని గుర్తు చేశారు. అలాగే నేటి నుండి బ్రిడ్జి మరమ్మతులు చేపడతారని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బూర్గంపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు కొమరం రాంబాబు, కరకగూడెం సర్పంచ్ ఊకే.రామనాథం,చిరుమళ్ళ సర్పంచ్ పాయం.నరసింహారావు, మండల అధ్యక్షులు రావుల. సోమయ్య, సీనియర్ నాయకులు రేగా.సత్యనారాయణ, వట్టం.సురేందర్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు అక్కిరెడ్డి వెంకటరెడ్డి యువజన నాయకులు కటకం.లేలిన్,దిలీప్,పూనెం.బిక్షపతి బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# పట్టణంలో ఎంఎల్ఏ పర్యటన

**ఇల్లందు, సెప్టెంబర్ 7(మనం న్యూస్) :** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16,17,18,24 వార్డులలో ఎంఎల్ఏ హరిప్రియ నాయక్ గురువారం పర్యటించారు. ప్రముఖులను కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ బాటలోనే గులాబీ జెండా నీడలోనే మనమంతా కలిసి ఇల్లందు నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వాములవుదామని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్,ఇల్లందు మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీ పాష, ఇల్లందు పట్టణ అధ్యక్షుడు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, 11వార్డ్ కౌన్సిలర్ జెకె శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మనోహర్ తివాడి,ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శి పరుచూరి వెంకటేశ్వరరావు, ఇల్లందు పట్టణ ఇంచార్జ్ సుదీర్ తోత్ల, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఇల్లందు ఉపాధ్యక్షుడు .రంగనాథ్, 16వార్డ్ కౌన్సిలర్ గిన్నారపు రజిత, 18వార్డ్ కౌన్సిలర్ పోబోలు స్వాతి ,4వార్డ్ కౌన్సిలర్ సయ్యద్ ఆజాం ,22 వార్డ్ కౌన్సిలర్. అంకెపాక నవీన్, 24 వార్డ్ కౌన్సిలర్ వాంక్ డోత్, తార,మహిళా ప్రెసిడెంట్ నెమలి ధనలక్ష్మి, ఇల్లందు పట్టణ ఉపాధ్యక్షులు పెండ్యాల హరికృష్ణ, అబ్దుల్ నబీ, ఎస్కే పాషా, టి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు



మేకల శ్యామ్ , ఇల్లందు పట్టణ నాయకులు గిన్నారపు రవి, ఎర్ర ఈశ్వర్, సంద ప్రవీణ్, పోబోలో కిరణ్, ఇల్లందు పట్టణ ప్రచార కార్యదర్శి సోషల్ మీడియా ఇంచార్జ్ గిన్నారపు రాజేష్, ఇల్లందు పట్టణం యువజన నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జ్ ఎంటెక్ మహేందర్, ప్రచార కార్యదర్శి రాచపల్లి శ్రీను, కోఆప్షన్ సభ్యులు మసూద్ రభు, దుంపటి కృష్ణ , తెలంగాణ ఉద్యమ నాయకులు ఎర్రబెల్లి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ జైత్రయాత్ర ఆరంభం




**భద్రాద్రి కొత్తగూడెం, సెప్టెంబర్ 07 (మనంప్రతినిధి):** రాహుల్ భారత్ జోడో యాత్రతో దేశంలో కాంగ్రెస్ జైత్రయాత్ర ఆరంభమైందని కాంగ్రెస్ నాయకులు ఊకంటి గోపాలరావు, తుంబూరు దయాకర్ రెడ్డి , ఆళ్ల మురళి, తూము చౌదరి లు వ్యాఖ్యానించారు.రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా, గురువారం కొత్తగూడెంలో సంఘీభావ పాదయాత్ర బస్టాండ్ సెంటర్ అమర వీరుల స్థూపం నుండి రైల్వే స్టేషన్ సెంటర్లో గల ఇందిరాగాంధీ విగ్రహం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, కన్యాకుమారి నుంచి కాశ్మీర్ దాకా పాదయాత్ర చేపట్టి బిజెపి కేంద్ర సర్కార్ పై ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తు భావి భారత్ ప్రధాని, ఏఐసీసీ మాజీ అధ్యక్షులు, ఎంపీ రాహుల్ గాంధీ గత ఏడాది ఇదే రోజు సెప్టెంబర్ 7న భారత్ జోడో యాత్రకు తమిళనాడు నుండి శ్రీకారం చుట్టారు. ఈ యాత్రకు ఏడాది పూర్తయిన సందర్భంగా జోడో యాత్ర విశేషాల గురించి మాట్లాడుతు 145 రోజుల పాటు రాహుల్ చేపట్టిన పాదయాత్ర సాగించి దేశరాజకీయాల్లో పెను మార్పులు వచ్చేలా చేసారన్నారు. రాహుల్ చేపట్టిన యాత్రకు దేశం నలుమూలాల నుండి అన్ని వర్గాలు కదలి వచ్చి కదం కలిపారు. ప్రతి రోజు ఆయన వెంట లక్షలాది మంది ఆయన వెంట నడిచి బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై రాహుల్ చేపట్టిన యాత్రకు మద్దతుగా నిలిచారు. ఈ యాత్రలో భాగంగా పలు రాష్ట్రాలలో ప్రజలను స్వయంగా కలుసుకుని వారి సాధక బాధలు తెలుసుకున్నారు. భారత్ జోడో యాత్రతో రాహుల్ గాంధీ దేశంలో ఉన్న సమస్యలను వెలుగులోకి తెచ్చారు. కేంద్రంలో కొలువు తీరిన మోదీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండకడుతూ, రాహుల్ చేపట్టిన పాదయాత్రకు రోజు రోజుకు భారీ ఎత్తున జనం వస్తుండడం, అనూహ్యమైన రీతిలో ఆదరణ లభించడం చూసి జాతీయ మీడియానే కాక అంతర్జాతీయ మీడియా కూడా ప్రముఖంగా చూపించిందన్నారు. మొత్తం 145 రోజుల పాటు 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 4,081 కిలోమీటర్ల పాటు యాత్ర సాగిందన్నారు. సంఘీభావ యాత్ర అనంతరం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలవమాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు లింగం పిచ్చిరెడ్డి, దేవరగట్ల ప్రసాద్ , అయితగంగాధర్ శివారెడ్డి, జోషి, గౌరె బాబు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ధ్వర్యంలో స్ఫూర్తి ర్యాలీ



**భద్రాచలం ,సెప్టెంబర్ 7 (మనం న్యూస్ ):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య పిలుపుమేరకు గురువారం భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ ఆధ్వర్యంలో దేశ ప్రజల సమైక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు 145 రోజులు, 12 రాష్ట్రాలు రెండు కేంద్రపాలిత ప్రాంతాలు,4081 కిలోమీటర్లు కొనసాగిన పాదయాత్ర కు మొదటి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా,భద్రాచలం పట్టణంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి వందలాదిమంది కాంగ్రెస్ కార్యకర్తలతో స్ఫూర్తి ర్యాలీగా బయలుదేరి బ్రిడ్జి సెంటర్ నందు గల ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలవేసి,తిరిగి ర్యాలీగా వస్తూ అంబేద్కర్ సెంటర్ నందు గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ ముగించడం జరిగింది. ముగింపు అనంతర నాయకులు టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్ర భారత దేశ ప్రజలను ఏకం చేయడం (పునరేకి కరణ చేయడం), వారి సమస్యలను వినడం లక్ష్యంగా భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు,ఎంపీ రాహుల్ గాంధీ నేతృత్వంలో భారత్ జోడో యాత్ర చేపట్టారు.భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా దేశాన్ని ఏకం చేయాలనే లక్ష్యంతో 2022 సెప్టెంబరు 7న తమిళనాడు,కన్యాకుమారిలో ఈ యాత్రను ప్రారంభించారు.జోడోయాత్ర ద్వారా దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీతో మమేకమయ్యారని,దానికి నిదర్శనం కర్ణాటక ఎన్నికలలో బిజెపికి సరియైన బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీకి విజయాన్ని అందించారని.రేపు రాబోవు ఎన్నికలలో కేంద్రంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని దేశ ప్రజలు ప్రతి ఒక్కరికి సమన్యాయ పాలన అందిస్తామని వారు అన్నారు.ఈ స్ఫూర్తి ర్యాలీలో మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాసరెడ్డి,అడబల వెంకటేశ్వరరావు,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతరేల సుదీర్, సరెళ్ళ వెంకటేష్,మగపు రాజు,రాసామాల రాము,దుముగూడెం మండల కాంగ్రెస్ నాయకులు లంక అబ్బులు,దర్శి సాంబశివరావు,సర్పంచ్ సోడే చలపతి తదితరులు పాల్గొన్నారు.

మనం
మహబూబాబాద్

# తండాల రోడ్లకు మహర్దశ

– సీఎం కేసీఆర్ హయాంలో రాష్ట్రంలో మెరుగైన రవాణా సౌకర్యం
– రోడ్ల మరమ్మత్తు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి
– ఆవాసాలు, తండాల్లో బీటీ, సీసీ రోడ్ల నిర్మాణం
– గిరిజన సంక్షేమశాఖ నుండి మహబూబాబాద్ కు అత్యధిక నిధులు విడుదల
– నిధుల మంజూరుకు కృషి చేసిన మంత్రి సత్యవతి రాథోడ్ కి
జిల్లా ప్రజలు రుణపడి ఉంటారుః ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



**మహబూబాబాద్, సెప్టెంబర్ 7(మనం ప్రతినిధి):** గిరిజన తండాలకు మహర్దశ పట్టిందని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ఇప్పటికే తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ప్రభుత్వం బీటీరోడ్ల నిర్మాణానికి భారీగా నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలియజేశారు. గురువారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ట్రైబల్ వెల్ఫేర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గిరిజన సంక్షేమ శాఖ నుండి రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన ఆవాసాలకు రోడ్ల నిర్మాణం కోసం అత్యధిక నిధులు కేటాయించామని స్పష్టం చేసారు. తెలంగాణ రాష్ట్రంలోని గిరిజన ఆవాసాలకు రహదారిలో సౌకర్యం కల్పించడానికి 2022 – 23 సంవత్సరంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఎస్టీ ఎస్డిఎఫ్ నుండి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 1582 పనులకు 3,174 కిలోమీటర్లు గాను 2,059.27కోట్ల నిధులు మంజూరు ఇచ్చామని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం 2023 –24 సం. గాను ఇప్పటివరకు 810 పనులకు 1491.98 కిలోమీటర్లకు గాను 1264.66 కోట్లతో మంజూరు ఇచ్చామని స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన సంక్షేమ శాఖ నుండి మొత్తం రెండు సంవత్సరాలకు కలిపి 2,392 పనులకు 4,666 కిలోమీటర్లకు 3,323.93 కోట్లు మంజూరు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్ ద్వారా ఎగ్జిక్యూట్ చేయించుకుంటకు గాను 650 కోట్ల విలువ గల పనులకు మంజూరు ఇస్తామని మంత్రి తెలిపారు. గత ఏడాది నియోజకవర్గాల వారీగా ఇల్లందుకు 31 పనులకు 50.11 కిలోమీటర్లకు కాను 44.3 కోట్లు మంజూరు ఇస్తే , ఈ ఏడాది 20 పనులకు 35.65 కిలోమీటర్ల గాను 34.06 కోట్లు మంజూరు ఇచ్చామని తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గానికి గత ఏడాది 34 పనులకు 61.91 కిలోమీటర్ల గాను, 44.56 కోట్ల మంజూరు ఇస్తే, ఏడాది 80 పనులకు 120.35 కిలోమీటర్ల గాను 92 కోట్లు మంజురు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గత ఏడాది డోర్నకల్ నియోజకవర్గానికి 31 పనులకు 60.30 కిలోమీటర్లకు 49.73 కోట్లు మంజూరు ఇస్తే, ఈ ఏడాది 78 పనులకు 127.35 కిలోమీటర్లకు 117.82 కోట్లు మంజూరు ఇచ్చామని మంత్రి తెలిపారు. గిరిజన ఆవాసాల్లో రవాణా వ్యవస్థను మెరుగుపర్చాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఈమేరకు గిరిజన ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి నిధులను మంజూరు చేస్తుందని తెలియజేశారు. చాలా ఏండ్ల నుంచి అధ్వాన్నంగా మారి రాకపోకలకు కష్టంగా ఉన్న తండాలకు బీటీ రోడ్లు మంజూరు కావడంతో ఆయా తండాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటికి రహదారుల పరిస్థితి అత్యంత అధ్వాన్నంగా ఉండేదని అన్నారు. జాతీయ రహదారులు చాలా తక్కువగా ఉండేవని, అన్ని రోడ్లు కనీసం మరమ్మతులకు కూడా నోచుకోకుండా గుంతలు పడి, రాకపోకలకు ఇబ్బందికరంగా ఉండేవని ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర రావు నాయకత్వంలో రహదారుల మహర్దశ వచ్చిందని మంత్రి సత్యవతి రాథోడ్ స్పష్టం చేశారు. రహదారుల అభివృద్ధిని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిచ్చిందని తెలిపారు. సమైక్య పాలనలో జిల్లాలోని అత్యధిక గ్రామాలకు రోడ్లులేని పరిస్థితి ఉండేది. అరకొర నిధులను మాత్రమే కేటాయించేవారు, కనీసం రోడ్డ మరమ్మతులకు కూడా నిధులివ్వని దుస్థితి ఉండడంతో గుంతల రోడ్లతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొని ఉండేది కానీ కేసీఆర్ 9 ఏండ్లలలో రోడ్ల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయించారని పేర్కొన్నారు. త్వరలోనే టెండర్ల ప్రక్రియను పూర్తిచేసి పనుల ప్రారంభానికి అవసరమైన చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు మంత్రి సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ శశాంక,అదనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవో అలివేలు, పి.ఆర్. ఈఈ సురేష్, ఆర్ అండ్.బి. ఈఈ తానేశ్వర్, ట్రైబల్ వెల్ఫేర్ ఈఈ హేమలత ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎరుకల మహిళల హక్కులకై పోరాటం చేయాలి

– ఎరుకల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శైలజ



**తొర్రూరు, సెప్టెంబర్ 7( మనం న్యూస్):**ఎరుకల మహిళల సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకై పోరాటాలే శరణ్యమని ఎరుకల సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు నడిగడ్డ శైలజ పిలుపునిచ్చారు.ఈనెల 9న తొర్రూరు లో నడిగడ్డ శైలజ ఆధ్వర్యంలో నిర్వహించే ఎరుకల మహిళా రణభేరి పోస్టర్లను గురువారం డివిజన్ కేంద్రంలో సంఘ ప్రతినిధులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా శైలజ మాట్లాడుతూ..... తరాలుగా దోపిడీ, అణిచివేతకు ఎరుకల మహిళలు గురవుతున్నారని, స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లయినా ఎరుకల మహిళల బతుకులు నేటికీ మారలేదన్నారు. పాలకుల నిర్లక్ష్యం వల్ల ఎరుకల మహిళల్లో నిరక్షరాస్యత రేటు ఎక్కువగా ఉందన్నారు. వారిని విద్య వైపు ప్రోత్సహించడంలో ప్రభుత్వాల కృషి నామ మాత్రమేనన్నారు. పందుల పెబ్బకంతో జీవన ఉపాధి పొందే ఎరుకల మహిళలు ప్రభుత్వాల చర్యలతో వృత్తిని కోల్పోయి ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఆరు లక్షల మంది ఆదివాసి, ఎరుకల సామాజిక వర్గ జనాభా ఉందని, జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యే, ఎంపీ సీట్లు కేటాయించడం లేదని తెలిపారు. ఆర్థికంగా సామాజికంగా వెనుకబాటుతనాన్ని అనుభవిస్తున్న ఎరుకల మహిళలకు ప్రత్యేక పథకాలు అమలుచేసి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎరుకల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాయపురం శ్రీనివాస్, జిల్లా యువజన విభాగం ఉపాధ్యక్షుడు మాదగాని నరేష్, తొర్రూరు అధ్యక్షుడు తిరుపతి ఏసు, దంతాలపల్లి అధ్యక్షుడు మానుపాటి సారంగం, పెద్ద వంగర ప్రధాన కార్యదర్శి మాదగాని వెంకన్న ప్రతినిధులు శ్రీను, నడిగడ్డ ఉప్పలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రవీణ్ రావు



**పెద్దవంగర, సెప్టెంబర్ 7, (మనం న్యూస్)ః** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన ఆశా వర్కర్ ముత్తినేని రజిత వీరన్న దంపతుల ప్రథమ పుత్రిక లావణ్య ప్రదీప్ కుమార్ ల వివాహ మహోత్సవానికి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు హాజరై అక్షింతలు వేసి దీవించారు, ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చిలుసాని మల్లేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, సీనియర్ నాయకులు ఎర్రగొర్ల రమేష్, యూత్ నాయకులు బొల్లు స్వామి చరణ్, తంగళ్ళపల్లి కిరణ్ చారి, బొల్లు అరుణ్ కుమార్, కేశబోయిన శ్రీనివాస్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి చేరికలు

## పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి



**తొర్రూర్, సెప్టెంబర్ 7( మనం న్యూస్):** మహబూబాబాద్ జిల్లా, తొర్రూరు మండలం సోమవారపు కుంట తండాకు చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులు సురేష్ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ లోకి వెళ్లి తిరిగి, బిఆర్ఎస్ పార్టీలో చేరగా, రాష్ట్ర పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మాత్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.... మంత్రి ఎర్రబెల్లి పాలకుర్తి నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని చూసి ఆకర్షితులమై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు.ఒ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీను భారీ మెజార్టీ తో గెలిపిస్తాం అన్నారు. ఇదే సందర్భంలో మంత్రి ఎర్రబెల్లి మాట్లాడుతూ.... నూతనంగా పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని అన్నారు.

# డోర్నకల్ బీజేపీ గెలుపుకు ప్రజలు కృషి చెయ్యాలి

–కుటుంబ రాజకీయాలకు ప్రజలు స్వస్తి పలకాలి..
–జెడ్పిటిసి ,బిజెపి డోర్నకల్ నియోజకవర్గ నాయకురాలు భూక్య సంగీత...



**దంతాలపల్లి, సెప్టెంబర్07(మనం న్యూస్) ః** డోర్నకల్ నియోజక వర్గంలో బిజెపి గెలుపుకు ప్రజలు కృషిచేయాలని నర్శింములపేట మండల జెడ్పిటీసీ, బీజేపీ డోర్నకల్ నియోజకవర్గ నాయకులు భూక్య సంగీత అన్నారు గురువారం ఆమె దంతాలపల్లి మండలం తన స్వగ్రామం లో మాట్లాడుతూ,డోర్నకల్ నియోజకవర్గంలో కుటుంబ రాజకీయాలకు స్వస్తి పాలకాలని అన్నారు విద్య వైద్యం ఉపాధి సామాన్యులకు అందని ద్రాక్ష లాగా మారిందని అన్నారు,కొందరు రాజకీయా పబ్బం గడుపుతున్నారని ఆమె ఎద్దేవాచేశారు, ఎన్నికలు దగ్గర పడగానే డోర్నకల్ నేనే అభివృద్ధి చేశాను అంటూ ప్రగల్బాలు పలుకుతూ ఎస్సీ ఎస్టీ బీసీల ఓట్లను దండుకోవడం కోసం పని చేస్తూ ఎన్నికలైనా అనంతరం అధికారాన్ని చేపట్టి అగ్రవర్ణాల చేతిలో అధికారం పెట్టి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల ప్రజల్ని అధికారానికి ఆమడ దూరంలో ఉంచడం ఆనవాయితీగా మారిందని ఆమె తెలిపారు. మండలానికి జూనియర్ కాలేజ్ గాని మండలానికి డిగ్రీ కాలేజ్ గాని మండలానికి 100 పడకల హాస్పిటల్ లేదన్నారు. డోర్నకల్ నియోజకవర్గం గత కొంతకాలం నుండి బెల్లం దందాలు గంజాయి దందాలు ఇసుక దందాలకు అడ్డగా మార్చారు తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో ఇలాంటి కుటుంబ రాజకీయాలకు చరమగీతం పాడి సామాన్యురాలుగా బిజెపి అభ్యర్థిగా డోర్నకల్ ప్రజలు ఆశీర్వదిస్తే మీకు నియోజకవర్గం అభివృద్ధిని చేసి చూపెడతానని భూక్య సంగీత అన్నారు.

# దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్......

## 36వ వార్డులో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి సత్యవతి రాథోడ్.....





**మహబూబాబాద్, సెప్టెంబర్ 7(మనం ప్రతినిధి):** దేశం గర్వించదగిన గొప్ప వ్యక్తి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఇంతటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని ఆవిష్కరించడం తన పూర్వజన్మ సుకృతమని రాష్ట్ర గిరిజన స్త్రీ శిశు సంక్షేమ శాక మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. గురువారంనాడు మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 36వ వార్డులో సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహాన్ని మంత్రి సత్యవతి రాథోడ్.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ వెనుకబడిన మహబూబాబాద్ ను గిరిజన జిల్లాగా అన్ని రకాలుగా అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. 12 వేల కోట్ల బడ్జెట్ నీ ఒక గురుకులాలకే కేటాయింపు జరిగిందంటే గురుకులాల్లో నాణ్యత ఎలా ఉందో అర్థము చేసుకోవాలని ప్రపంచంతో పోటీ పడే స్థాయికి తెలంగాణ విద్యార్థులు ఎదిగారంటే అధి సీఎం కెసిఆర్ గొప్పతనమేనని అన్నారు.తనకు దక్కిన గౌరవం సమాజానికి దక్కలని భావించిన గొప్ప వ్యక్తి, దేశం పట్ల నిబద్ధతతో పని చేసిన వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను 9 వేల కోట్లతో అభివృద్ధి చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్కే దక్కుతుందన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయుడిగా, ఉప రాష్ట్రపతిగా, రాష్ట్రపతిగా దేశానికి అనేక సేవలు అందించారనిసర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం భవిష్యత్ తరాలకు ఆదర్శమనివారి స్ఫూర్తిని కొనసాగించాలని మంత్రి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ పట్టణాభివృద్ధికి 50 కోట్లు మంజూరు ఇచ్చారనిపట్టణ అభివృద్ధికి ముందు ప్రాముఖ్యత ఇచ్చామని అన్నారు.మానుకోటి గుండెకాయ కంకరబోర్డు స్కూల్ అని మన ఊరిలో మనబడి కార్యక్రమంలో భాగంగా కంకర బోర్డు స్కూలును అభివృద్ధి చేస్తానని36వ వార్డు అభివృద్ధికి నా సి.డి. ఎఫ్ నిధుల నుండి 10 లక్షలు మంజూరు ఇస్తానని తెలిపారు.గతంలో ఉన్న మానుకోటకు ఇప్పుడున్న మానుకోటకు ఎంతో తేడా ఉందన్నారు. విద్యా రంగంలో మనం ఎంతో పురోగతిని సాధించామనిజిల్లాలో ఇంజనీరింగ్, హార్టికల్చర్ కళాశాల, ఎంబిబిఎస్,నర్సింగ్ తో పాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేసుకుని విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, ఎమ్మెల్యే శంకర్ నాయక్, మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మరియు పాల్గొన్న ఉపాధ్యాయులు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థినికి అభయ ఫౌండేషన్ చేయూత

**తొర్రూరు, సెప్టెంబర్ 7( మనం న్యూస్):** ఐఐటి మండిలో సీటు సాధించిన చెర్లపాలెం గ్రామానికి చెందిన పేద విద్యార్థిని ధర్మారపు వాణిశ్రీ కి అభయ ఫౌండేషన్ విద్యార్థిని చదువు నిమిత్తం అభయ ఆస్తం అందించింది. విద్యార్థిని పరిస్థితిని గుర్తించిన 100 స్మైల్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిట్టి మల్ల మనోజ్ కుమార్ అభయ పౌండేషన్ ప్రతినిధులతో మాట్లాడి విద్యార్థినికి ల్యాప్ టాప్ అందించారు. మూడేళ్ల పాటు ఏడాదికి రూ.50 వేల చొప్పున రూ.1.50 లక్షల హాస్టల్ ఫీజు చెల్లించేందుకు అభయ ఫౌండేషన్ ప్రతినిధులు అంగీకరించారు.ఈ సందర్భంగా 100స్మైల్సి ఫౌండేషన్ ఫౌండర్ చిట్టి మల్ల మనోజ్ కుమార్ మాట్లాడుతూ.... గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని, వారి ప్రతిభను గుర్తించి సానబెడితే అద్భుతాలు సృష్టిస్తారని తెలిపారు. చెర్లపాలెం విద్యార్థిని వాణిశ్రీ ప్రతిష్టాత్మక మండి ఐఐటీ కళాశాలలో సీటు సాధించడం గర్వకారణం అని తెలిపారు. ఏ ఒక్క పేద విద్యార్థి ఫీజులు చెల్లించలేక చదువు మధ్యలో ఆపకూడదని తెలిపారు.ఈ కార్యక్రమంలో 100 స్మైల్ ఫౌండేషన్ సలహాదారు చిట్టిమల్ల మహేష్, విద్యార్థిని తండ్రి ధర్మారపు నాగయ్య లు ఉన్నారు.



# మాజీ ఆలయ కమిటీ డైరెక్టర్ ను పరామర్శించిన రవినాయక్

**కురవి, సెప్టెంబర్ 07 (మనం న్యూస్) :** కురవి మండలం సూదనపల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కన్నెగంటి వెంకటరమణ మాతృమూర్తి భాగ్యమ్మ(85) గత కొన్ని రోజుల క్రితం పరమపదించగా విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోత్ రవినాయక్ గురువారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ రాజు నాయక్,బి ఆర్ ఎస్ మండల సీనియర్ నాయకులు బండి యతిరాజ్, బి సి సెల్ కురవి మండల అధ్యక్షులు పెద్ద బోయిన శ్రీశైలం యాదవ్,ఎస్ టి సెల్ కురవి మండల అధ్యక్షులు బానోత్ రాము, తదితరులున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తీపి కొట్టాలి

## సీపీఎం తొర్రూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన, రాస్తారోకో




**తొర్రూరు, సెప్టెంబర్ 7 (మనం న్యూస్):** ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ పిలుపునిచ్చారు. గురువారం తొర్రూరు డివిజన్ కేంద్రంలోని గాంధీ సెంటర్లో సిపిఎం తొరూరు మండల కార్యదర్శి ఎండి యాకూబ్ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వతిరేక విధానాలపై, పెంచిన నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని రాస్తారోకో కార్యక్రమం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, పేదలపై భారాలు మోపుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరును వ్యతిరేకించాలని అన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం రెండుసార్లు అధికారంలోకి వచ్చి పేద మధ్యతరగతి కుటుంబాల ప్రజలకు ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన దాఖలాలు లేవని, వచ్చే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోకి వచ్చి ఓట్లు ఎలా అడుగుతారని ప్రశ్నించారు. కెసిఆర్ దళితులకు దలిత బంధు మూడెకరాల భూమి, ఇంటింటికో ఉద్యోగం నిరుద్యోగ భృతి ఇచ్చిన హామీలన్నీ అటుకెక్కించి తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన కెసిఆర్ ప్రభుత్వానికి వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. మోడీ ప్రభుత్వం గద్దెనెక్కినప్పటి నుంచి నోట్ల రద్దు, బ్లాక్ మనీ, చమురు ధరలు భారీ విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాల పేరుతో పేద మధ్యతరగతి ప్రజల పై అధిక బారాలు మోపుతూ భారతదేశాన్ని అప్పుల ఊబిలోకి నిట్టివేయడమే కాకుండా.. ప్రభుత్వ సంస్థలన్నింటిని అంబానీ ఆదానీలకు కట్టబెడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే దిశగా ఆలోచిస్తున్న మోడీ ప్రభుత్వం ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ప్రజా వ్యతిరేక విధానాలకు స్వస్తి పలికి, ఇచ్చిన హామీలను అమలు చేసి, పెంచిన నిత్యవసర సరుకుల ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలందరినీ కలిపి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంటాయపాలెం ఉపసర్పంచ్ గజ్జి రామ్మూర్తి, సిపిఎం నాయకులు సోమిరెడ్డి, జమ్ముల శ్రీనివాస్, గుద్దేటి సాయిమల్లు, జంజిరాల శంకర్, ఉమ్మగాని యాకయ్య, తిమ్మిడి రవి, లక్ష్మయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 11 నుండి జరిగే అంగన్వాడీ నిరవధిక సమ్మె

**ఇల్లందు, సెప్టెంబర్ 07 (మనం న్యూస్):** ఇల్లందు ఏలూరు భవన్లో గురువారం అంగన్వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఇల్లందు ప్రాంతీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఏసమ్ వెంకటమ్మ సిఐటియు ప్రాంతీయ కన్వీనర్ అబ్దుల్ నబీ పాల్గొని మాట్లాడుతూఅంగన్వాడికి గ్రాట్యూటీ రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ తదితర డిమాండ్ల సాధన కోసం సెప్టెంబర్ 11 నుండి సీఐటీయూ , ఏఐటియుసి ల అధ్వర్యంలో నిరవధిక సమ్మెలో నువ్వు జయప్రదం చేయాలని అంగన్వాడీ టీచర్స్ ఆయాలకు పిలుపునిచ్చారు. అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్ లు గ్రాట్యూటీ టీచర్లకు 10లక్షలు మినీ టీచర్,అయా కు 5లక్షలు గ్రాడ్యూటీ,పెన్షన్ సౌకర్యం కల్పించాలని రిటైర్మెంట్ వయసు 60 ఏళ్ళే ఉండాలని ప్రభుత్వం ప్రకటించిన మినీ అంగన్వాడీలను మెయిన్ టీచర్లుగా చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది దీనిపై విధివిధానాలు రూపొందించి వెంటనే జీ ఓ జారిచేలని పెండింగ్లో ఉన్న ఇతర అంగన్వాడీ టీచర్లు,మినీ టీచర్లు , ఆయాల సమస్యలు పరిష్కరించాలని పదేళ్ల సర్వీస్ పూర్తి చేసిన అంగన్వాడి టీచర్లను ఎటువంటి పరీక్షలు లేకుండా సూపర్వైజర్లుగా ప్రమోట్ చేయాలని, ప్రతి సంవత్సరం ఇంక్రిమెంట్లు ఇవ్వాలని తదితర డిమాండ్లతో జరగబోవు సమ్మెలో సమస్త అంగన్వాడీ టీచర్లు ఆయాలు మినీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాలకు తాళాలు వేసి సమ్మెలో పాల్గొనాలని ప్రభుత్వం దిగివచ్చి ఈ సమస్యలన్నీ పరిష్కరించే వరకు సమ్మె యదావిధిగా కొనసాగించాలని బిఎల్ఓ డ్యూటీలు కూడా చేయబోమని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాట్ల రాంబాయి, కల్లేపల్లి మరియా, ఫాతిమా, అరుణ, సుజాత, శ్రీలత, రేణుక, సావిత్రి, తదితరులు పాల్గొన్నారు.




# వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే డి యస్ రెడ్యానాయక్..



**దంతాలపల్లి, సెప్టెంబర్07(మనం న్యూస్) :** మండలంలోని గున్నేపల్లి గ్రామానికి చెందిన తండా రాధా శ్రీనివాసుల పుత్రిక వర్షిత వివాహం ప్రశాంత్ తో శుక్రవారం శ్రీ వెంకటేశ్వర గార్డెన్ లో జరిగగా వివాహ వేడుకకు డోర్నకల్ నియోజక వర్గ శాసన సభ్యులు డిఎస్ రెడ్యా నాయక్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకకు జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర రెడ్డి, దంతాలపల్లి మండల ఎంపీపీ ఓలాద్రి ఉమా, పిఎసిఎస్ చైర్మన్ సంపేట రాము, దంతాలపల్లి రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల నాయకులు కడుదుల మధుకర్ రెడ్డి,నాగిరెడ్డి వెంకటరెడ్డి,వైస్ ఎంపీపీ కొంపల్లి పద్మ వెంకన్న బిఆర్ఎస్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు చిల్లా రామకృష్ణ,బిఆర్ఎస్ నాయకులు రాచకొండ రామ్మూర్తి సంపేట అశోకు ఉమా మహేష్ వెంకన్న లింగయ్య బిక్షం కుమ్మరి కుంట్ల గ్రామ శాఖ అధ్యక్షులు తండా రాములు వైస్ ప్రెసిడెంట్ పులుసు చంద్రమౌళి మద్దిరాల రమేష్ యాదగిరి తదితరులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు